


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప అన్నమయ్య

గురువారం | 12 ఫిబ్రవరి 2026

పేజీలు 8



అత్యుత్తమ విద్యా ప్రమాణాలు నెలకొల్పేందుకే

## నారా లోకేష్ కృషి

**-విద్యార్థుల పక్షాన కూటమి ప్రభుత్వం**

**-టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్**

**రాజంపేట,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో విద్యార్థుల్లో మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొల్పేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్ పేర్కొన్నారు. బుధవారం టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ ఆధ్వర్యంలో ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేసిన సందర్భంగా బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రేవూరి వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బందులు జరగకుండా చదువుకోవడానికి వీలు ఉండాలని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 1200 కోట్ల రూపాయలు విడుదల చేసినందుకు విద్యార్థుల తరఫున విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున మంత్రి నారా లోకేష్‌కి మిగతా 2లో






## పీలేరులో స్టాంప్ రైటర్ల నిలువు దోపిడి

- పీలేరులో స్టాంప్ రైటర్ల నిలువు దోపిడి
- రిజిస్ట్రేషన్‌కు వస్తే దోపిడి షురూ..
- రైటర్,ప్రొడ్యూసర్, డైరెక్టర్ వ్యవహారంల వసూళ్లు
- రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనూ వారిదే హవా...
- అధికారులు స్టాంప్ రైటర్ల మధ్య లావాదేవీలు..
- సాయంత్రానికి సెటిల్మెంట్లు
- పీలేరు రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలోకి రావాలంటేనే హడలిపోతున్న ప్రజలు



నియోజవర్గ కేంద్రమైన పీలేరు లో రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయం వద్ద ఉన్న కొందరు స్టాంపు రైటర్ల ఆగడాలు రోజురోజుకీ ఎక్కువ అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇతరులకు ప్రవేశం లేదని తెలిసినా ఇక్కడ మాత్రం పనిచేసే అధికారుల కంటే వీరి పెత్తనమే ఎక్కువగా ఉంటుంది. ఏకంగా వీరే రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అన్ని కార్యక్రమాలు చక్కబెడుతున్నడంతో అసలు ఇది రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయం లేక స్టాంప్ రైటర్ల కార్యాలయము అర్థం కాక ప్రజలు తికమక పడుతున్నారు. సాక్షాత్తు రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనే కొందరు స్టాంపు రైటర్లు తమకు ఇంత అమౌంట్ ఇవ్వాల్సిందే అంటూ ప్రజలను డిమాండ్ చేయడం చూస్తుంటే మరి ఇక్కడ జరుగుతున్న తంతు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారుతుంది.



**పీలేరు, మేజర్ న్యూస్:** పీలేరు నియోజకవర్గం కేంద్రమైన పీలేరు పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా ఉన్న దస్తావేజు లేఖకులు కొనుగోలుదారుల నుండి దారుల నుండి ఫీజుల రూపంలో నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇంటి జాగాలు గాని, భూముల క్రయవిక్రయదారులు దస్తావేజుల లేఖకుల వద్దకు వస్తుంటారు. నిబంధనల మేరకు భూమి సర్వే నెంబరు విస్తీర్ణం చెక్కుబంది. సరిగా ఉంటే క్రయవిక్రయదారులు కలిసి కార్యాలయానికి వెళ్లి దస్తావేజులను సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇస్తే సిబ్బంది వాటిని రిజిస్టర్ చేసి ఇచ్చేలా నిబంధనలు ఉంది. అయితే దస్తావేజు లేఖకులు కూడా కొనుగోలుదారున్ని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో లోపలికి మిగతా 2లో

## మహిళల భద్రత కోసం డ్రోన్ పాట్రోలింగ్ అమలు చేయాలి

**- మాదకద్రవ్యాల నిర్మూలనకై కార్యాచరణ రూపొందించాలి**

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచనలు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జిల్లాలోని కళాశాలలు, విద్యాసంస్థలు,పట్టణాలు,గ్రామీణ ప్రాంతాల్లో మహిళల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు డ్రోన్ పట్రోలింగ్‌ను విస్తృతంగా అమలు చేయాలని మాదకద్రవ్యాల నిర్మూలన కోసం బహుముఖ కార్యాచరణను రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పోలీసు శాఖను ఆదేశించారు. మదనపల్లి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఉదయం జిల్లాలో శాంతి భద్రతలు,మహిళల సంరక్షణ మాదకద్రవ్యాల నిర్మూలన,తదితర అంశాలపై జిల్లాలోని డి.ఎస్.పిలు,ఇన్స్పెక్టర్లతో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లాలో ఐవీఆర్ఎస్ ద్వారా మిగతా 2లో



## పైసా వసూల్ భిక్షాటన

**-ప్రజలను వేధిస్తున్న బిక్ష,, గత్తెలు**

**-నిషేధం అమలుకు మోక్షం ఎప్పుడో!**

**కడప రూరల్ మేజర్ న్యూస్:** అన్నమో రామచంద్ర అనే రోజులు పోయాయి. ఇప్పుడు పైసలే రామచంద్ర రోజులు వచ్చాయి. 40 ఏళ్ల కిందట సంచార జీవనం సాగించే కుటుంబాలు ఊరుకో వారం రోజులు గ్రామాలలోని సత్రాలలో బస చేసి, మధ్యాహ్నం, రాత్రి ఇండ్లు తిరిగి కేవలం భోజనం యాచిస్తూ కడుపు నింపుకొని వారు. వారి దీనస్థితిని చూసి పాత వస్త్రాలు ఇస్తే తీసుకునేవారు. రాను రాను సత్రాలు కనుమరుగయ్యి, ఆ స్థలాల్లో భవనాలు వెలిశాయి. సంచార జీవనం సాగించే కుటుంబాల విడిది చేసే పరిస్థితి లేకపోవడంతో సంచార జీవనాన్ని వదిలి ఏదో ఒక పనికి వెళ్లడం వల్ల, ఇంటి వద్దకు వచ్చి భోజనం యాచించే పరిస్థితి మచ్చుకైనా కానరాదు. అయితే లేటెస్ట్ బిక్షాటన కొనసాగుతుంది. నగరంలోని పలు ప్రధాన కూడళ్ళు, హోటల్లు వద్ద, బస్టాండ్ల వద్ద మహిళలు పైసా వసూల్ భిక్షాటన కాసుల వర్షం కురిపిస్తుంది. వీరు నిరుపేదలు అంటే పప్పులో కాలేసినట్లే, పైసా బిక్షమెత్తుకునే మహిళల కాళ్లకు వెండి గజ్జులు, కొందరికి చేతి వేళ్లకు బంగారు ఉంగరాలు, మరికొందరికి కాళ్లకు వెండి కడియాలు ఉండడం విశేషం. చంకలో చంటి బిడ్డ, భుజానికి బ్యాగుతో పైసా భిక్షాటన వృత్తిగా చేసుకొని, జనసంచారం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను చొక్కా పట్టి వేధిస్తున్నారు. ఉదయం 10 నుండి యాచించి, మధ్యాహ్నం ఒంటిగంటకు గ్రూపు మొత్తం ఒకచోట కలిసి మంచి హోటల్ నుండి పార్సిల్ తెచ్చుకున్న బిర్యాని ఆరగించి, మాటా మంతితో కాసేపు కాలం గడిపి తిరిగి యాచించి, సాయంత్రం ఏడు గంటలకు స్మార్ట్ ఫోన్లో ఇంటికి వస్తున్నట్లు పనులపై వెళ్లి తిరిగి ఇంటి కి వచ్చిన భర్తకు సమాచారం ఇచ్చి వెళ్లడం నిత్యం దిన చర్య. పిల్లలను యాచింప చేయిస్తూ వచ్చిన డబ్బుతో దర్జాగా జీవనం సాగిస్తున్నారు. బడికి వెళ్లాల్సిన పిల్లలతో యాచింప చేయడం నేరమే అవుతుంది. అయితే సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల బడి ఈడు పిల్లలు రోడ్లపై యాచిస్తున్నారు. వృద్ధులకు ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్ అందిస్తుంది. ఒకపక్క ఒకటో తారీకు నే పెన్షన్ తీసుకొని, ఒక రూపాయి చార్జీ లేకుండా ఫ్రీ బస్సుల్లో ఒక ఊరి నుంచి, మరో ఊరికి పోయి యాచించడం షరా మామూలుగా మారింది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో నగదు దానధర్మాలు మిగతా 2లో

సూర్య

YSR KADAPA / ANNAMAYYA

వైయస్ఆర్ కడప/అన్నమయ్య

# దీనదయాల్ ఉపాధ్యాయ పాత్ర అనితరమైంది

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



వేంపల్లె మేజర్ న్యూస్: దేశ సేవలో దీనదయాల్ ఉపాధ్యాయ పాత్ర అనితరమైందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. బుధవారం దీన్ దయాల్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి ఘన నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఏకాత్మ మానవతవాదం, అంత్యోదయను బిజెపికి అందించిన మహానీయుడు పండిట్ దీన్ దయాల్ అని కొనియాడారు. అంత్యోదయను స్ఫూర్తిగా తీసుకుని ప్రధాని మోడీ పాలన అందిస్తున్నారన్నారు. దేశాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోడీ కృషి ఎనలేనిదన్నారు. అయినప్పటికీ ప్రతిపక్షాలు బురదచల్లే కార్యక్రమాన్ని వదల్లెదన్నారు. ఎంత బురద చల్లితే కమలం అంతా వికసిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మిరెడ్డి, లక్ష్మిరెడ్డి, రవియాదవ్, శివకృష్ణ, సుబ్బారెడ్డి, గోవిందరెడ్డి, రమణయ్య పాల్గొన్నారు.

# కెవైసి - మీ సురక్షితమైన బ్యాంకింగ్ వైపు మొదటి అడుగు




చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్: చింతకొమ్మదిన్నె మండలంలో ఆర్‌బిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు--2026 కార్యక్రమం స్థానిక ఆర్థిక అక్షరాస్యత కేంద్రం తరపున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎం రాజు, ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో మాట్లాడిన బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్, బ్యాంక్ ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ తమ కెవైసీ వివరాలను తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని సూచించారు. కెవైసీ అప్డేట్ చేయకపోతే మోసాలకు గురయ్యే అవకాశం ఉందని, ముఖ్యంగా “మనీ మ్యూల్” లాంటి అక్రమ కార్యకలాపాల్లో చిక్కుకోకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఏపీఎం రాజు మాట్లాడుతూ, ప్రజలు ఆర్థిక అక్షరాస్యతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వివిధ బీమా పథకాలలో నమోదు చేసుకుని భవిష్యత్తుకు భద్రత కల్పించుకోవాలని సూచించారు. తదనంతరం ప్రమాదాలకు గురైన బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎంఎస్బీవై, పీఎంజేజేబీవై పథకాల ద్వారా చెరో రెండు లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆర్థిక జాగ్రత్తలు, భద్రమైన బ్యాంకింగ్ విధానాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీ ఫీల్డ్ ఆఫీసర్ ఓబులేసు, యానిమేటర్లు, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు ఎన్. ఓబులేసు, ఎం. నాగసుబ్బయ్య, డి. మహేశ్వర, డ్వాక్రా మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఖాతా నిర్వహణకు కేవైసీ తప్పనిసరి

## -మాలేపాడు గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు




ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ప్రతి వినియోగదారుడు బ్యాంకు ఖాతా యొక్క కేవైసీని తప్పనిసరిగా చేయించుకోవాలని కెనరా బ్యాంక్ మేనేజర్ సి.వి. సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాలేపాడు గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఏ సి సి రఘునాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఖాతా భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు బ్యాంకులో అందుబాటులో ఉన్న వివిధ పథకాల ను గురించి వివరించారు. ఈ కేవైసీ, సి కేవైసీ గురించి వాటి యొక్క ప్రాముఖ్యత ను వివరించారు. ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ గోవర్ధన్ మాట్లాడుతూ మ్యూల్ అకౌంట్స్, సైబర్ నెరగాల మోసపూరిత విధానాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూని మేటర్, విట్స్ కౌన్సిలర్స్ రూప, వివో ఏ సుగుణ, పుష్పలత గ్రామ ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొన్నారు.

# పైసా వసూల్ భిక్షాటన

(మొదటి పేజీ తరువాయి)లనిలిపివేయబడ్డాయి. బిచ్చగాళ్లకు పైసా తప్పఆహారం, నీరు అందిస్తారు. చేతినిండా పనులు దొరికే నగరంలో కొందరు బిక్షాటన పేరుతో వీధులు కలియతిరిగి బీగాలు వేసిన ఇండ్లకు కన్నాలు వేయడమే వీరి పని అని పలువురు నుండి వినవస్తున్నాయి. పనులు చేసుకోక పిల్లలతో ఇదేం పని అని పలువురు యాచించే వారిని చూసి ప్రశ్నిస్తున్నారు.

# అత్యుత్తమ విద్యా ప్రమాణాలు నెలకొల్పేందుకే నారా లోకేష్ కృషి

(మొదటి పేజీ తరువాయి)కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. జగన్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ పై మూర్ఖపు నిర్ణయం వల్ల ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, అప్పుల పాలయ్యారని, ఎంతోమంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేసారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తన స్వార్థానికి త్రైమాసకం అని ఒక నెపం పెట్టి విద్యార్థులు తల్లిదండ్రులు అకౌంట్లో ఫీజు రియంబర్స్మెంట్ వేస్తానని దొంగ కబుర్లు చెప్పి,మాయమాటలు చెప్పి విద్యార్థులను నమ్మించి మోసం చేశారని,మంత్రి నారా లోకేష్ యువ గలం పాదయాత్రలో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం రియంబర్స్మెంట్ పాత విధానంలోనే అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు కాలేజీ యాజమాన్యాలకు ఫీజు లావాదేవీలు లేకుండా నేరుగా కాలేజ్ అకౌంట్ లోనే డబ్బులు వేసి విద్యార్థుల మానసిక స్థితిని మెరుగుపరిచారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 1800 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం జరిగిందని పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ కార్యదర్శి ఉన్నం సురేష్,టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు మేడా మధు,రాహుల్ రఫీ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసం డ్రోన్ పాట్రోలింగ్ అమలు చేయాలి



(మొదటి పేజీ తరువాయి)మహిళలపై నేరాలపై ప్రజల నుండి తీసుకున్న అభిప్రాయాలు,మహిళలపై నేరాలు,నివేదించబడిన కేసులు,అవగాహన కార్యక్రమాలు మరియు మాదకద్రవ్యాలపై ప్రజల నుండి తీసుకున్న అభిప్రాయాలు నమోదైన కేసులు అవగాహన కార్యక్రమాలు తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టరుకి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళలపై నేరాలను సమూలంగా రూపు మాపేందుకు రెవెన్యూ శాఖ సమన్వయంతో సమగ్ర కార్యాచరణను రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడే వారిపై పీడీ చట్టం,అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళా విద్యాసంస్థలు,ఆసుపత్రులు,హాట్‌స్పాట్ ప్రాంతాల్లో డ్రోన్ నిఘాను మరింత పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. డ్రోన్ పాట్రోలింగ్ విధానం,కేసులపై తీసుకున్న చర్యలను అవగాహన కార్యక్రమాలలో తెలియజేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల గుర్తించబడిన అక్రమ నెట్ వర్క్ కార్యకలాపాలపై పోలీసు యంత్రాంగం బహుముఖ కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నదని,పునరావృతంగా నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులపై పీడీ చట్టం అమలు చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల కేసులలో నేరస్తులు అక్రమంగా సంపాదించిన ఆస్తులను గుర్తించి,చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమీప జిల్లాలు మరియు ఇతర రాష్ట్రాలలో ఉన్న ఆస్తులు,వాహనాలు తదితర వివరాలను కూడా సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. యువతపై ప్రత్యేక దృష్టి సారించాలని,గుర్తించబడిన కేసుల్లో ఎక్కువ మంది 20 - 30 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులేనని,యువత మాదకద్రవ్యాల వైపు వెళ్లకుండా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు మరింత ఎక్కువగా మండల,గ్రామ,కళాశాల,పాఠశాలలలో నిర్వహించాలన్నారు. డీ-అడిక్షన్ కేంద్రాల ఏర్పాటు చేసి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. మాదకద్రగాలు నిర్మూలన కోసం డ్రోన్ల వినియోగాన్ని పెంచాలని,రాత్రి వేళల్లో కూడా పట్రోలింగ్‌కు అనువైన హై కెపాసిటీ డ్రోన్లు వినియోగించుకోవాలని ఈ నేపథ్యంలో డ్రోన్ కార్పొరేషన్ ద్వారా అదనపు డ్రోన్లను తీసుకుని,అవసరమైన పోలీస్ స్టేషన్ పరిధుల్లో డ్రోన్ పాట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. డ్రోన్ పట్రోలింగ్ ద్వారా ప్రజల్లో భద్రతా భావన పెరుగుతుందని,నేరాల నివారణకు ఇది ప్రభావవంతమైన చర్యగా నిలుస్తుందని తెలిపారు. జిల్లాకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈగల్ క్లబ్ సభ్యుల మెగా సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు,ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పీలేరులో స్టాంప్ రైటర్ల నిలువు దోపిడి

(మొదటి పేజీ తరువాయి)తీసుకువెళ్లి డాక్యుమెంట్లను సబ్ రిజిస్టర్ చేతికే దస్తావేజులు లేఖకులు అందిస్తున్నారు. కార్యాలయంలోనే కూర్చొని పని అయ్యేంతవరకు అధికారులతో పాటు వీరు కూడా కూర్చొని వారు తెచ్చిన దస్తావేజులు స్కానింగ్ చేయించుకుని వెళ్తున్నారు. విక్రయదారులకు అంత పరిజ్ఞానం లేనందున రాసే వారి దగ్గరకు వెళ్లి వ్రాయించుకొనుచున్నారు. పీలేరు లో సబ్ రిజిస్టర్ కార్యాలయం స్వాతంత్రానికి ముందు నుండే ఉన్నది . కాలానుగుణంగా కలికిరిలోనూ చిన్నగొట్టిగల్లోనూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయలు ఉన్నాయి. పీలేరు సబ్ రిజిస్టర్ పరిధిలో సదుం, కె.వి పల్లి మండలాలు ఉన్నాయి. 1986 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చేయడం జరిగింది. కంప్యూటర్ లో పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా పీలేరులో కూడా ఆన్లైన్ చేశారు. ఇక్కడ పదిమంది దస్తావేజులు వ్రాసే వారు ఉన్నారు. గత 15 సంవత్సరాల కాలంలో బహిరంగ మార్కెట్ విలువలు విపరీతంగా పెరిగాయి. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉన్న భూముల రేట్ల కంటే మూడింతలు పెరిగాయి. ఫ్లాట్ల వ్యాపారం జోరుగా జరుగుచున్నది. క్రయ విక్రయదారులు వారి వారికి కావలసిన వారి వద్దకు వెళ్లి వ్రాయించు కొనుచున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని సిబ్బందికి ఇంత చెల్లించాలి. దస్తావేజు కొనుగోలుకు కంప్యూటర్ టైపింగ్ చేయుటకు ఇంత మొత్తం చెల్లించాలి, బ్యాంకులో చలానా చెల్లించడానికి ఇంత ఇవ్వాలి అని లెక్కలు వేసి కొనుగోలు దారుడు వద్ద నుండి లక్షల రూపాయలు వరకు వసూలు వసూలు చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. చలానా ఎంత కట్టారు అనే విషయాన్ని రహస్యంగా ఉంచడంతోపాటు రిజిస్టర్ కాక మునుపు కార్యాలయంలో ఉన్నవారికి మామూలు ఇవ్వాలి అని అదనంగా వసూలు చేస్తూ కొనుగోలుదారున్ని విలువ దోపిడీ చేస్తున్నారని కొనుగోలుదారులు గగలు పెడుతున్నారు. అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయం కంటే పీలేరులో క్రయవిక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. ఇతరుల స్వాధీనంలో ఉన్న భూములు, ప్రభుత్వ భూములు, ఎక్కువ శాతం గ్రామ కంఠం పేరుతో రిజిస్టర్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వెలువెత్తుతున్నాం ఐ. గత ఆరు సంవత్సరాల వ్యవధిలో మూడుసార్లు ఏసీబీ అధికారులు ఈ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దాడులు జరిపి నగదును స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారంటే పరిస్థితి ఏంటో అర్థంచేసుకోవచ్చు.. దస్తావేజులు రాసేవారు ప్రతి దినం వేలాది రూపాయలు అక్రమంగా సంపాదిస్తున్నారనీ, సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న భవనాలలో అద్దెకు ఉంటూ కొద్దిరోజుల తర్వాత వాటిని కొనుగోలు చేసే స్థాయికి ఎదిగారంటే. ఉద్యోగుల జీతాల కంటే వీరి అక్రమ ఆదాయం ఎక్కువగా ఉన్నదనీ పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

**ఉన్నతాధికారులు నిద్రమత్తులో :** అనేకమార్లు పీలేరు సబ్ రిజిస్టర్ కార్యాలయం పై ఏసీబీ దాడులు జరిగినా, ఇష్టారాజ్యంగా స్టాంపు రైటర్లు రైటర్ అవతారం ఎత్తుతూ కొనుగోలుదారుడునీ ప్రొడ్యూసర్ గా వాడుకుంటూ సబ్ రిజిస్టర్ కార్యాలయం డైరెక్షన్లో రోజుకు లక్షల రూపాయల ఆదాయాన్ని అందరూ కలిసి దోచుకుంటున్నారని, ప్రతిరోజు రిజిస్ట్రేషన్ ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కంటే వీరికి వచ్చే ఆదాయమే అధికమని పలువురు ఆరోపిస్తున్నారు. అసలు రిజిస్ట్రేషన్ కార్యాలయంలోకి ఇతరులకు ప్రవేశం లేదని కేవలం అమ్మకం, కొనుగోలు దారులకు మాత్రమే ప్రవేశమని నిబంధనలు చెబుతున్న ఈ రిజిస్టర్ కార్యాలయంలో మాత్రం ఏకంగా అన్ని పనులు స్టాంప్ రైటర్లే చక్క పెడుతున్నారు. మరి ఇంత తతంగం జరుగుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదంటే మరి వీరి చేసే వసూలు దందాలో వారికి బాగా ఉందో లేక నష్టపోయేది ప్రజలే కాబట్టి మనకేం అవసరం లే అని ఊరుకుంటున్నారు అర్థం కాలేదు కానీ మొత్తానికి రిజిస్ట్రేషన్ కార్యాలయం అడ్డాగా దోపిడీ అయితే కొనసాగుతుందని పలువురు తెలియజేస్తున్నారు. చూడాలి ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారో లేక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తారో,,

## డాక్యుమెంట్లు పోయినవి

**పగిడేల సూర్య చంద్రరెడ్డి (వయస్సు 53 సం.), ఎస్/ఓ వెంకట సుబ్బారెడ్డి, డి.నెం. 4/170, మైదుకూరు రోడ్డు, ఖాజీపేట పట్టణం & మండలం, వైయస్ఆర్ కడప జిల్లా తేదీ: 11.02.2026న మైదుకూరు నుండి ఖాజీపేటకు బస్సులో ప్రయాణించే సమయంలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, మైదుకూరు జారీ చేసిన ఒరిజినల్ ల్యాండ్ డాక్యుమెంట్లు సర్వే నెం. 628/బి1 మరియు 629/1 తప్పిపోయినవి / కనిపించకుండా పోయినవి. ఎవరైనా ఈ డాక్యుమెంట్లు కనుగొంటే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా ఖాజీపేట యు/జి పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగలరు**



## అడిగిన వారందరికీ ఉపాధి పనులు కల్పించాలి

**- ఎంపీడీవో సుబ్బారెడ్డి**

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండలంలో ఉపాధి హామీ కూలీల పనులకు ఎందుకు అడిగిన వారందరికీ పనులు కనిపించాలని మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. బుధవారము స్థానిక ఎంపీడీవో సభా భవనంలో జరిగిన క్షేత్ర సహాయకుల సమీక్షా సమావేశంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో అడిగిన వారందరికీ పని కల్పించాలి,అదేవిధంగా మండలమునకు 1200 మంది వేతనదారుల లక్ష్యం ఇవ్వడం జరిగింది. లక్ష్యం ఆమేరకు కూలీలకు పని కల్పించాలి అదేవిధంగా ఇప్పటివరకు కంప్లీట్ అయినటువంటిని పనులను పూర్తి చేయవలెను, సామాగ్రి చెల్లింపులు అన్నీ కూడా ఈనెల లోపల పూర్తి చేయవలెను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, ఉపాధిహామీ ఏపీఓ లక్ష్మీనారాయణ,ఈసీ ఇందిరా ప్రియాంక ,సాంకేతిక సహాయకులు,క్షేత్ర సహాయకులు పాల్గొనడం జరిగింది.

## రైల్వే సమస్యలను త్వరగా పరిష్కరించండి

**-కేంద్ర రైల్వే శాఖ మంత్రికి కడప ఎంపీ వినతి**



**పులివెందుల మేజర్ న్యూస్:** బుధవారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ ని కలిసి తన లేఖ సమర్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలోని కమలాపురం చెన్నై ముంబై మెయిల్ ఎక్స్ప్రెస్ రైలు నిలిపే విధంగా చర్యలు చేపట్టాలని కేంద్రమంత్రికి కడప ఎంపీ వైనాసిరెడ్డి వివరించారు అలాగే జిల్లాలోని రైల్వే సమస్యలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని కేంద్ర మంత్రిని కోరడం జరిగిందన్నారు రైల్వే సమస్యలను వెంటనే పరిష్కరిస్తే లక్షలాదిమంది ప్రజలు రైల్వే సేవలను సద్వినియోగంచేసుకుంటారన్నారు.

## ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలి

**-మున్సిపల్ ఇన్చార్జ్ కమిషనర్ ముని కుమార్**



**పులివెందుల మేజర్ న్యూస్:** ఆర్థిక సం నకు పులివెందుల పురపాలక సంఘం నందు వంద శాతం ఆస్తి పన్ను వసూళ్లకు గాను మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ ముని కుమార్ ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు.ఇందులో భాగంగా స్థానిక గోవింద రాజా టెక్స్టైల్స్ వారు మున్సిపాలిటీకి దాదాపు 73 లక్షలు బాకీ ఉన్న కారణంగా వారికి తన సిబ్బందితో కలిసి స్పెషల్ నోటీస్ ఇచ్చి గడువు లోపల చల్లించనచో చట్టరీత్యా చర్యలు చేపడతామని వారికి తెలియజేశారు.ప్రజలు కూడా మున్సిపాలిటీకి చెల్లించ వలసిన పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## శివాలయంలో వైభవంగా మహాశివరాత్రి ప్రత్యేక పూజలు



**పెద్ద తిప్ప సముద్రం,మేజర్ న్యూస్:** మండల కేంద్రం పిటియంలో వెలసిన ప్రసన్న పార్వతి సమేత వీరూ పాక్షేశ్వర స్వామి ఆలయంలో శివాలయం నిర్వాకులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో వైభవంగా మహాశివరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 15,-16 తేదీలలో వివిధ పూజలను నిర్వహిస్తున్నామని 15న ఆదివారం ఉదయం నుంచి ఏకవార రుద్రాభిషేకం. రుద్ర హోమం. పూర్ణోహుతి. సాయంత్రం 6 గంటలకు మొదట యామ పూజ. రాత్రి 9 గంటలకు 2వ యామ పూజ. రాత్రి 12 గంటలకు లింగోదర్పణం.3వ యామ పూజ కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆలయ సేవకులు తెలిపారు. అదేవిధంగా 16న సోమవారం ఉదయం 4 గంటలకు బిల్వజానాలతో అభిషేకం. 9 గంటలకు ఏకవార రుద్రాభిషేకం. రుద్ర హోమం.పూర్ణోహుతి. మహా మంగళహారతి. అనంతరం ఆలయానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్ల శివాలయం సేవకులు సనగరం పట్టాభి రామయ్య తెలిపారు.

## వార్డ్ శానిటేషన్ ఉఎన్విరాన్మెంట్ సెక్రటరీలతో సమీక్ష సమావేశం..!

**-మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి..**



**బద్వేల్ మేజర్ న్యూస్:**స్థానిక మున్సిపల్ కార్యాలయము నందు బుధవారం మున్సిపల్ కమీషనర్ అధ్యక్షతన వార్డ్ శానిటేషన్ ఉఎన్విరాన్మెంట్ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డులో 100% డోర్ టు డోర్ చెత్త సేకరణ నిర్వహించాలి. తడి-పొడి చెత్త వేరు చేయించడం తప్పనిసరి చేయాలిడ్రైనేజీల శుభ్రత, చెత్త నిల్వ కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి. స్వచ్ఛ సర్వేక్షన్ -- 2026లో మెరుగైన ర్యాంక్ సాధనకు శ్రద్ధ తీసుకోవాలన్నారు.స్వచ్ఛ బద్వేల్ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో అమలు చేయాలి. బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలనపై కఠిన చర్యలు.సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై తనిఖీలు, ఉల్లంఘనలకు జరిమానాలు.ఇడూ ట్రేడ్ లైసెన్స్ పెండింగ్ వసూళ్లను వేగవంతం చేయాలని అదేవిధంగాలైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలుపురామిత్ర యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలి.వెక్టర్ కంట్రోల్ యాప్ ద్వారా లార్విసైడింగ్ చర్యలు సమర్థవంతంగా అమలు చేయాలి.డెంగ్యూ, మలేరియా నివారణకు ప్రత్యేక కార్యాచరణ. నమోదైన ఫిర్యాదులపై తక్షణ చర్యలు – పెండింగ్ లేకుండాచర్యలుతీసుకోవాలన్నారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణాత్మక చర్యలు తప్పవుఅని మున్సిపల్ అధికారులను, సిబ్బందిని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ సైనిటేషన్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు రెవెన్యూ పరిష్కరించడంలో బద్వేల్ నియోజకవర్గం ముందంజ

**-టిడిపి సమన్వయ కర్త రితీశ్ రెడ్డి.**

**బి కోడూర్ మేజర్ న్యూస్:** బి. కోడూరు మండలంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన 272 అర్జీలను స్వీకరించి పలు సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేశామన్నారు. అనంతరం ఇంచార్జ రితీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో బటన్ నొక్కాం సంక్షేమం చేస్తున్నామని డబ్బా కొట్టుకున్నారే తప్ప ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు ఎప్పుడైనా తెలుసుకున్నారా అని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ప్రజల వద్దకే పాలన అంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. పాసు పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి ఫోటో వేసుకొని ప్రజల భూములను తాకట్టు పెట్టుకున్నారు అన్నారు. ఈసారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకపోయి ఉంటే పేదల భూములను దోచుకునే వాడని ఆయన అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు వాటిని రద్దుచేసి ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారన్నారు. గత పాలకులు ఎప్పుడు భూ కబ్జాలు ఏ విధంగా అక్రమంగా సంపాదించుకోవాలని అంశాలపై దృష్టి పెట్టారు తప్ప ప్రజల అభివృద్ధి కోసం ఎన్నడైనా ఆలోచించారా అని ఆయన ప్రశ్నించారు. ఈ 20 నెలల పాలనలో 80 శాతం భూ సమస్యలు పరిష్కరించడంలో మేము ముందున్నామన్నారు. డి ఆర్ సి మీటింగ్ నిర్వహిస్తే రెవెన్యూ వ్యవస్థలో బద్వేల్ నియోజకవర్గం ముందంజలో ఉందన్నారు. భూ కబ్జాలు ఎక్కడ జరిగిన ప్రభుత్వ భూములను కాపాడుతున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో ప్రజలకు పెన్షన్ ద్వారా నాలుగు వేల రూపాయలు అందిస్తున్నామన్నారు. ప్రజలు కూడా వీటన్నిటిని గమనించాలని ఆయన కోరారు. తల్లికి వందనం ద్వారా ఒక కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అందరికీ లబ్ధి చేకూర్చామన్నారు. సంక్షేమ పథకాలే కాకుండా గ్రామీణ ప్రాంతా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ నిరంతరం



రాష్ట్ర అభివృద్ధి కోసం ఇతర దేశాలకు వెళ్లి పెట్టుబడుల కోసం ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ఐదు సంవత్సరాల పాలనలో నియోజకవర్గ అభివృద్ధితోపాటు సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యం అన్నారు. అనంతరం మండలంలో నూతనంగా నిర్మిస్తున్న స్మార్ట్ కిచెన్ పరిశీలించారు. ఈ స్మార్ట్ కిచెన్ వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వేగవంతంగా అందించడం రాష్ట్ర ప్రభుత్వ యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు భోజనం చేస్తున్న వంట ఏజెన్సీలను తొలగించమని ఇందులోనే భాగస్వాములను చేసి ముందుకు తీసుకువెళ్తామన్నారు. మన జిల్లాలో విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని ఒకసారి ఫుడ్ కమిషన్ చైర్మన్ తింటే తెలుస్తుందని ఆయన విమర్శించారు. మన ఇంటి రుచికన్న అద్భుతంగా విద్యార్థులకు భోజనాలను అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో =ఎశీ చంద్రమోహన్ ఎమ్మార్వో దస్తగిరయ్య, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న, టిడిపి మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి అమర్నాథ్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి, అన్ని శాఖల అధికారులు ,టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వివిధ రకాల పంటలకు శాస్త్రవేత్తలు సూచనలు



**కలికిరి మేజర్ న్యూస్:**వివిధ పంటలకు శాస్త్రవేత్తల సూచనలు అని గత నాలుగు రోజులుగా కె. వి.కె, కలికిరి శాస్త్రవేత్తలు వాయల్పాడు, కలికిరి మరియు కే. వీ పల్లి మండలాలలో వివిధ గ్రామాల్లోని పంటలను సందర్శించడం జరిగింది. ఈ గ్రామాలలో వేరుశనగ, వరి, మామిడి, కొబ్బరి మరియు అల్లనేరేడు పంటలను పరిశీలించారు. వేరుశనగ లో కొన్నిచోట్ల కాండం కుళ్ళు వైరస్ ఉధృతి ఎక్కువగా ఉండటం వలన పార్థీనియం కలుపు మొక్కలను పూర్తిగా నిర్మూలించాలనీ, తామర పురుగులను అదుపులో ఉంచడానికి వేప సంబంధిత మందులను గాని లేక స్పైనోసాడ్ అనే మందుని 0.3 మిల్లీమీటర్లు నీటికి కలిపి పిచికారి చేయాలని సిఫారసు చేశారు. వరిలో కొన్నిచోట్ల కాండం తొలుచు పురుగు మోతాదుకు మించి గమనించారు. ఇందుకుగాను క్లోరాంట్రానిలిప్రోల్ అనే మందును 0.3 మిల్లీలు నీటికి కలిపి పిచికారి చేయాలిని సూచించారు. మామిడి తెల్ల పూత దశలో ఉండడం వలనూ, తెనే మంచు పురుగు అదుపులో ఉండటం వలనూ, 7-10 రోజులు ఏ మందును పిచికారి చేయకూడదని రైతులకు శాస్త్రవేత్తలు తెలిపారు. కొన్ని తోటలలో కాండంతొలచు పురుగుల వల్ల కొన్ని మామిడి చెట్లు ఎండిపోవడం గమనించి ఈ పురుగు చేసే రంధ్రాలను రైతులకు చూపించి, దీని నివారణకు గాను క్లోరోపైరిఫోస్ మందును దూదిలో ముంచి రంధ్రాలలో పెట్టి బంకమట్టితో సీల్ చేయాలని సూచించారు. కొబ్బరిలో నల్ల ముట్టి పురుగు ప్రతి తోటలో సమస్యగా ఉన్నది. దీని నివారణకు గాను మొవ్వులో ఇసుక మరియు కళ్ళు ఉప్పు నింపాలని దీని ద్వారా పురుగుకు ఆక్సిజన్ అందక చనిపోతుందని, అలాగే లింగాకర్షక బుట్టలు అందుబాటులో ఉన్నాయని వీటిని కూడా తోటల్లో అమర్చాలని సూచనలు ఇచ్చారు. కొబ్బరి మరియు అల్లనేరేడు చెట్లకు రుగోస్ తెల్ల ఈగ కూడా ప్రధాన సమస్యగా ఉంది. నెలకు ఒకసారి వేప ఆకుల ద్రావణం లేదా వేప సంబంధిత మందులను పిచికారి చేస్తే ఈ పురుగు అదుపులో ఉంటుందని తెలిపారు.

# మెడికవర్ హాస్పిటల్లో క్యాన్సర్ వ్యాధికి అత్యాధునిక వైద్య చికిత్సలు

▪ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా క్యాన్సర్‌కు ఉచిత వైద్యం ▪ ప్రముఖ సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ జి.రంగ రామన్

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్ :** క్యాన్సర్ వ్యాధికి నెల్లూరులోని మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో అత్యాధునిక వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ప్రముఖ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ జి.రంగ రామన్ అన్నారు. మంగళవారం ప్రొద్దుటూరు నగరంలోని హర్ష హాస్పిటల్స్ లో క్యాన్సర్ వ్యాధుల చికిత్స కొరకు కన్సల్టేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా తొలిసారి నగరానికి విచ్చేసిన డాక్టర్ రంగ రామన్ కు హర్ష హాస్పిటల్స్ చైర్మన్, డాక్టర్ కే విజయ్ నాగేంద్ర పూల కుండి అందజేసి స్వాగతం పలికారు. వైద్య శిబిరానికి విచ్చేసిన వారిని డాక్టర్ పరీక్షించి వారికి తగు వైద్య సలహాలు,సూచనలు అందజేశారు. 16 మంది క్యాన్సర్ బాధితులు డాక్టర్ ను చికిత్స నిమిత్తం సంప్రదించారు. వారందరిని ఓపిగ్గా పరీక్షించి వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం డాక్టర్



రంగ రామన్ ప్రతి మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు ప్రొద్దుటూరు నగరంలోని హర్ష హాస్పిటల్ లో తాను అందుబాటులోఉంటాననితెలిపారు. క్యాన్సర్ వ్యాధులతో బాధపడుతున్న వారు తనను సంప్రదించి నాణ్యమైన,మెరుగైన వైద్య సేవలను పొందవచ్చని చెప్పారు. రొమ్ములో గడ్డలు, నీరు, రక్తం కారడం, గొంతు కింద గడ్డలు, థైరాయిడ్ గడ్డలు ఉన్నవారికి చికిత్సలు అందిస్తామని తెలిపారు. అలాగే నోటిలో మానని పుండ్లు,కడుపులో గడ్డలు ఉన్నవారికి ఆధునిక చికిత్సలు అందజేస్తామన్నారు. మలంలో రక్తంపడడం,నల్లగారావడం, అధిక ఋతుస్రావంతో బాధపడుతున్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే కొందరిలో మూత్రంలో రక్తం పడడం జరుగుతుందని తెలిపారు. శరీరంలోఎక్కడైనా మానని పుండ్లు ఉన్నవారు,పచ్చ, తెల్ల కామెర్లతో బాధపడుతున్న వారిని పరీక్షించి తగు వైద్యం అందజేస్తామని తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం,ఈ.హెచ్.ఎస్ పథకం ద్వారా అన్ని రకాల క్యాన్సర్ జబ్బులకు మెడి కవర్ హాస్పిటల్స్‌లో ఉచిత వైద్యం అందజేస్తామని వివరించారు. అపాయింట్మెంట్ కొరకు 800 8900157, 9640540475. అనే సెల్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో హర్ష హాస్పిటల్స్ పరిపాలన అధికారి కిరణ్ మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు

# బద్వేల్ హై స్కూల్ విద్యార్థినులకు స్టేట్ బ్యాంక్ బద్వేలు మెయిన్ బ్రాంచ్ ఈ సైకిల్ వితరణ

రాజంపేట రీసనల్ మేనేజర్ చల్ల కోటి రెడ్డి – బద్వేలు చీఫ్ మేనేజర్ అన్నం రామ మూర్తి

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** స్టేట్ బ్యాంక్ బద్వేలు బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకునే దూర ప్రాంత విద్యార్థినులకు స్టేట్ బ్యాంక్ బద్వేలు మెయిన్‌బ్రాంచ్‌వారిఆధ్వర్యంలో5మంది విద్యార్థినులకు సైకిల్స్ ను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజంపేట రీసనల్ మేనేజర్ శ్రీ చల్ల కోటి రెడ్డి , బద్వేలు చీఫ్ మేనేజర్ అన్నం రామ మూర్తి, మాట్లాడుతూ బద్వేల్ స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకునేందుకు దూర ప్రాంతాల నుంచి వచ్చి విద్యను అభ్యసించే విద్యార్థులకు స్టేట్ బ్యాంకు ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ చేయాలని దృఢ సంకల్పంతో బుధవారం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి బాలుర ఉన్నత పాఠశాలలోని ఐదు మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి భారతీయ స్టేట్ బ్యాంకు ఆధ్వర్యంలో 5 సైకిళ్లను ఉచితంగా అందజేశామని వారు తెలిపారు. స్టేట్ బ్యాంకు వారి సహకారంతో దూరప్రాంతాలనుంచివిద్యనుఅభ్యసించే విద్యార్థులకు ఉచితంగా సైకిల్ బాలుర హైస్కూల్ ప్రధానో



పాధ్యాయుడు సుబ్బారెడ్డి స్టేట్ బ్యాంకు వారికి సిబ్బందికిధన్యవాదాలుతెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ గంగా ప్రకాష్ మరియు స్టేట్ బ్యాంక్ బద్వేలు బ్రాంచ్ లోకల్ సెక్రటరీ శ్రీ సురేష్ బాబు స్కూల్ హెడ్ మాస్టర్ వెంకట సుబ్బా రెడ్డి. ఉపాధ్యాయులుపాఠశాలసిబ్బంది విద్యార్థినులు తల్లిదండ్రులు హాజరయ్యారు. తల్లిదండ్రులు సైకిలను ఉచితంగా అందజేసినందుకు కృతజ్ఞతను తెలియ చేశారు.

# తాలూకా ఎస్సైలను సత్కరించిన బేడా,బుడగజంగం సంక్షేమ సంఘం నాయకులు ధూపం రాజు



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కడప నగర తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్సైలు జె.మోహన్ కుమార్ గౌడ్,మొహమ్మద్ రఫీ లను బుధవారం నగరంలోని 48 డివిజన్,బుడగ కాలనీకి చెందిన బేడా, బుడగజంగం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ధూపం రాజు మర్యాదపూర్వకగా కలిశారు. ఎస్.ఐ.లకు దుశ్శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా ధూపం రాజు మాట్లాడుతూ ఇద్దరు సబ్ ఇన్పెస్టర్ల పదవీ కాలం విజయవం తంగా, సమర్థవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని విన్నవించారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్ వ్యవస్థపై ఇంకా నమ్మకాన్ని పెంపొందించాలని కోరారు. తమ 48వ డివిజన్‌పరిధిలోఎక్కువశాతం మంది నిరక్షరాస్యులు, పేదలు ఉన్నారని వారందరికీ చట్టాల పట్ల అవగాహన కలిగించాలని విజ్ఞప్తి చేశారు. ఉత్తమ అధికారులుగాపేరున్నఇద్దరుఎస్.ఐ.లు సామాన్య, మధ్యతరగతి ప్రజలకు తప్పనిసరిగా న్యాయం అందిస్తారని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బేడా, బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు ధూపం మహేష్,పి.సురేష్,రాజేష్ పాల్గొన్నారు



# సర్వేజనా సేవా సమితి ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ



**పుల్లంపేట,మేజర్‌న్యూస్;** స్నేహానికన్న మిన్న లోకాన లేదురా అనే సినీ గేయాన్ని నిజం చేస్తూ సర్వేజన సేవా సమితి బోటిమీదపల్లి, పుల్లంపేట సభ్యులు దాదాపు 16 సంవత్సరాలనుండి ఓబుల వారిపల్లి, పుల్లంపేట మండలాలలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు జనార్ధన్ యాదవ్ జ్ఞాపకార్థం విద్యా సామాగ్రి అందజేశారు. అలాగే ఈ సంవత్సరం కూడా పుల్లంపేట మరియు ఓబులవారిపల్లి మండలాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోనిపదవ తరగతి చదివే విద్యార్థులందరికీ విద్యాసామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. సమితి సభ్యులు మాట్లాడుతూ పదో తరగతిలో ఎవరైతే మొదటి ద్వితీయ స్థానంలో నిలుస్తారో వారికి నగదు బహుమతి మరియు మెడల్ ప్రధానం చేస్తారని ప్రకటించడం జరిగింది . ఈ సందర్భంగా చక్రధర్ రాజుగారు మరియు ఓబులారపల్లి హెచ్ఎం శ్రీకృష్ణ మాట్లాడుతూ సర్వేజన సేవాసమితి సభ్యులంతా కూడా చాలా మంచి పనులు చేస్తున్నారని ఇదే విధంగాఈసేవాకార్యక్రమాలుకొనసాగి విద్యాభివృద్ధికి తోడ్పడాలని చెప్పడం జరిగింది. సర్వేజనా సేవా సమితి సభ్యులు ఓబులవారిపల్లి ఉన్నత పాఠశాలకు 5000 రూపాయలు విలువ చేసేటటువంటి గోడగడి యారం వితరణగా ఇవ్వడం జరిగింది. అలాగే పదవ తరగతిలో గత సంవత్సరం ఓబులవారిపల్లి మండలం టాపర్స్ కు నగదు బహుమతి మెడల్ అందజేయడం జరిగింది. ఉపాధ్యాయులు రవికుమార్ మాట్లాడుతూ సమితి చేసేటువంటి మంచి పనులను కొనియాడుతూ సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. సర్వేజనా సేవా సమితి సభ్యులు ఈ సంవత్సరం సొంత గ్రామమైన యన్.బోటిమీదపల్లిపాఠశాలనుసందర్శించి పాఠశాల తరగతిగదికి అవసరమైన తలుపు కు దాదాపు 8 వేల రూపాయలు వితరణగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు స్వీట్స్ పంచడమైనది. ఈ కార్యక్రమంలో సమితిసభ్యులు,గ్రామస్తులు ఉపాధ్యాయులు శిల్పకళ, రమణమూర్తి లు పాల్గొన్నారు.



# నల్ల గంగమ్మ ఆలయ చైర్మన్ సుబ్బరాజు జన్మదిన వేడుకలు



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ చైర్మన్ కూనాసి సుబ్బరాజు యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం సంబేపల్లిలోనే తన స్వగృహంలో టిడిపి మండల అధ్యక్షులు వంగిమల శివప్రసాద్‌రెడ్డి,మాజీమండల ఉపాధ్యక్షులు పొత్తూరి రవీంద్రనాయుడు, మాజీ సర్పంచ్ ప్రభాకర్ నాయుడు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించారు. అనంతరం నల్ల గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లగంగమ్మఆలయంవద్దసంబేపల్లి ఉపసర్పంచ్ హేమంత్ కుమార్ శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు,అభిమానులు,కార్యకర్తమధ్యపుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని చైర్మన్ తెలిపారు. పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని సన్మానించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# లింగాల ఎమ్మార్వోగా రామచంద్రుడు బాధ్యతలు స్వీకరణ



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలలో నూతన తాసిల్దారుగా రామచంద్రుడు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. గతంలో వివిధ మండలాల్లో తహసీల్దార్‌గా పనిచేసిన ఆయన తొండూరుమండలంనుండి బదిలీపై లింగాల మండలంలో బాధ్యతలు చేపట్టారు. ఆయన అనుభవంతో, మండల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని ఆయన తెలిపారు. బాధ్యతలు స్వీకరించినసందర్భంగాఆయనమాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు సకాలంలోఅందేలాచర్యలు తీసు కుంటానని, భూ సంబంధిత సమస్యలు, రెవెన్యూపనులను త్వరితగతిన పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. లింగాల మండలంప్రజలకుపారదర్శకంగా,సమర్థవంతంగా సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

**మైదుకూరు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆవరణలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు ఫారెస్ట్ డివిజన్‌ని కడప ఫారెస్ట్ డివిజన్ లో విలీనం చేయకుండా , ప్రస్తుతం ఉన్న విధంగానే కొనసాగించాలని డిప్యూటీ సీఎంకు వినతి పత్రం అందజేశారు. భౌగోళిక విస్తీర్ణం, వణ్యప్రాణుల సంరక్షణ, మొక్కల పెంపకం మరియు పరిపాలన సౌలభ్యం దృష్ట్యా ప్రొద్దుటూరు ఫారెస్ట్ డివిజన్‌ని అలాగే కొనసాగించటం వలన రైతులకు అటవీ సంబంధిత విభాగాలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని డిప్యూటీ సిఎంకు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ తెలియజేశారు. ఈ విషయం మీద సానుకూలంగా స్పందించి, ప్రొద్దుటూరు ఫారెస్ట్ డివిజన్ ని యధాస్థితిలో కొనసాగించేందుకు తగిన చర్యలు తీసుకొనేందుకు, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలియజేశారు.



# 100% ఫలితాలకు కార్యచరణను సమర్థవంతంగా అమలు జరపండి

– డైట్ అధ్యాపకుడు మార్ల ఓబుల్ రెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** పదోతరగతి విద్యార్థులకు కార్యాచరణ ప్రణాళికను సక్రమంగా అమలు జరిపి 100% ఫలితాలకు కృషి చేయాలని డైట్ సీనియర్ అధ్యాపకుడు మార్ల ఓబుల్ రెడ్డి, ఉపాధ్యాయులకు సూచించారు. వేంపల్లి మండల కేంద్రంలోని పలు పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించి వందరోజుల కార్యాచరణ ప్రణాళిక మరియు ఎఫ్ఎల్ఎన్ ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల లో 100% ఫలితాలు సాధించే లక్ష్యంతో వందరోజుల కార్యచరణ ప్రణాళికను ప్రభుత్వం అమలు పరుస్తున్నదని అన్నారు. ఈ కార్యచరణలో భాగంగా ప్రతిరోజు విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. మంచి ప్రగతి కనబరచిన విద్యార్థులను షైనింగ్ స్టార్స్ గాను, ప్రగతిలో వెనుకబడిన విద్యార్థులను రైజింగ్ స్టార్స్ గాను విభజించారన్నారు. రైసింగ్ స్టార్స్ కు పునరభ్యసన తరగతులు నిర్వహించి విద్యా ప్రగతి సాధించేటట్లు చూడాలని సూచించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి-1 వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వేంపల్లి మండలంలోని అన్ని పాఠశాలలు పదవ తరగతిలో 100% ఫలితాలు సాధించేటట్లు కార్యచరణ ప్రణాళికలు అమలు జరుపుతున్నట్లు తెలిపారు. విద్యార్థులంతా ఉదయము, సాయంత్రము నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచించారు. ఎక్కువ రోజులు బడికి హాజరుకానివిద్యార్థుల కొరకు ప్రత్యేక రెసిడెన్షియల్ తరగతుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.అనంతరంప్రాథమిక పాఠశాలలలో అమలు జరుగుతున్నఫౌండేషన్‌లిటరసి,న్యూమరసి కార్యక్రమము అమలును మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్, భారతి, ఉర్దూ పాఠశాలలో తనిఖీ చేశారు. ప్రాథమిక ప్రక్రియలైన చదవడం, రాయడం,గణితచతుర్విధ ప్రక్రియలు విద్యార్థులకు అందరికీ వచ్చేటట్లు మార్చి నెల 24వ తేదీ వరకు అన్ని పాఠశాలలు తప్పనిసరిగా ఎఫ్ ఎల్ ఎన్ ను అమలుజరపాలనిప్రాథమికపాఠశాలల ఉపాధ్యాయులకుఆయనసూచించారు.వేంపల్లి మండలంలో పదవ తరగతి కార్యచరణ కార్యక్రమం తో పాటు యఫ్ఎల్ఎన్అమలుతీరు చక్కగా నిర్వహిస్తున్నట్లుఆయన తెలిపారు.కార్యక్రమంలో ఎంఇఓ-2స్టాలిన్‌బజాక్,హెచ్‌ఎంలు ఆంజనేయులు, అమ్మన్ని, ఖయ్యూం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొడుకు కాదు.. కాల యముడు..

▪ అప్పు తీర్చమన్నందుకు కన్నతల్లినే కడతెరిచాడు ▪ వివరాలు వెల్లడించిన సీఐ విశ్వనాథ్ రెడ్డి

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** తన తల్లి అప్పు తీర్చమని చెప్పినందుకు కన్నతల్లి చాప సుందరమ్మ (90)ను పెట్రోల్ పోసి హత్య చేసిన జాకోబును అరెస్టు చేసినట్లు సీఐ విశ్వనాథుని తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో క్రిస్టియన్ లైన్ వీధిలో నివాసముండే చాప సుందరమ్మ (90) కు కుమారుడు జాకోబ్, ముగ్గురు కుమార్తెలు కలరు. సుందరమ్మ కొడుకు జాకోబు (60) తన ఇంటి నిర్మాణానికి జాకోబు కుమార్తె అయిన లత వద్ద నుంచి సుమారు రూ.18 లక్షలు అప్పు అప్పు తీసుకున్నాడు. ఈ విషయంపై జాకోకు తల్లి అప్పు తీర్చమని పదేపదే తన కుమారుడైన జాకోబుకు చెబుతూ ఉండేది అయితే జాకోబు తనకు మద్దతు ఇవ్వకుండా మీ మనవరాలకు మద్దతు ఇస్తావా అని కక్షతో తన తల్లి అయిన సుందరమ్మపై పెట్రోల్ పోసి నిప్పు అంటించి హత్యాయత్నం చేయగా చుట్టుపక్కల వారు బంధువులు గమనించి వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ హాస్పిటల్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సుందరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి జాకోబును అరెస్టు చేసినట్లు సీఐ విశ్వనాథరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ నాగ మురళి పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం



: సిఐ విశ్వనాథ్ రెడ్డి

నేరాలనియంత్రణలోసీసీ కెమెరాల పాత్ర కీలకమని సీఐ విశ్వనాథ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలను ప్రజలు తమ విధులలో సంయుక్తంగా కలిసి ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.సీసీ కెమెరాలవల్లఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేరరహితసమాజనిర్మాణంసాధ్యమన్నారు. వీధులలో అనుమానంగా సంచరించే వ్యక్తుల సమాచారం, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల పై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# మల్లయ్యకొండలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బలగాలు...

అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మల్లయ్య కొండలో మహాశివరాత్రికి జరిగే ఉత్సవాలకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. బుధవారం ఆయన మల్లయ్య కొండ కు చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మల్లయ్య కొండల్లోని గౌరమ్మ ఆలయం, స్వామి పుష్కరిణి, పరిసర ప్రాంతాలను పరిశీలించి మహాశివరాత్రికి వచ్చే భక్తులకు చేస్తున్న సౌకర్యాలు, బస్సులు పార్కింగ్, విఐపి వాహనాల పార్కింగ్, దర్శనానికి ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించారు. మల్లయ్య కొండకు భక్తుల దర్శనం తో పాటు మహిళలకు, వృద్ధులకు ప్రత్యేక క్యూతో బాటు కొండ కింద పార్కింగ్, దుకాణాలు ఏర్పాటు, అన్నదానం వద్ద భద్రత ఏర్పాట్లపైరాష్ట్ర టిడిపి బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు,రాజంపేటతెలుగుయువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర, జనసేన నాయకుడు ఎద్దుల నరసింహులు ఎస్పీ ధీరజ్ కునుబిల్లి కి వివరించారు. మల్లయ్య కొండ మహాశివరాత్రి పర్వదినాన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బలగాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపడతామని భక్తులు సైతం సహకరించాల్సి ఉంటుందన్నారు. ఆయన వెంట డిఎస్పీ మహేంద్ర, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అనిల్ కుమార్, ఈవో ముని రాజా, టిడిపి నాయకులు మణి, శివ కుమార్, లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిత్యపూజ స్వామి కోనలో ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ



**సిద్ధవటం, మేజర్‌న్యూస్;** ఈనెల 15 న మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా, సిద్ధవటం మండలము, వంతాటిపల్లె గ్రామ శివారు శ్రీలంకమల్ల అభయారణ్యం లో వెలిసిన శ్రీ నిత్య పూజ స్వామి కొనలో బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ రాజంపేట ఏఎస్పీ రామ్ నాథ్ మనోజ్ హెగ్డే తో కలిసి పరిశీలించినారు.భక్తుల సౌకర్యార్థం క్యూలైన్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ ప్లేస్, కోనలో స్వామి దగ్గరికి భక్తులు వెళ్లే మార్గము లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించి పోలీస్ అధికారులకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని తగు సూచనలు, జాగ్రత్తలను తెలియజేశారు.ఎస్పీ శ్రీ నిత్యపూజ స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ పూజారులు ఎస్పీని శాలువాతో సత్కరించి, దేవాలయ విశిష్టతను వివరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులకు లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని, భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకొని కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించినారు. రాజంపేట సబ్ కలెక్టర్ భావన, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ , కడప స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ శ్రీ సుధాకర్, కడప స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు సదాశివయ్య, ఈడురు బాషా, ఒంటిమిట్ట సీఐ, నందలూరు ఎస్సై సిద్ధవటం ఎస్సై పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో శివరాత్రి పండుగ జరుపుకోవాలి

తహశీల్దార్ శివకుమార్



**పీలేరు మేజర్‌న్యూస్ :** తహశీల్దారు కార్యాలయం నందు బుధవారం శ్రీయుత జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఈ నెల 15వ తేదీన మహా శివరాత్రి సంద ర్భంగా మండలంలోని శివాలయాలకు సంబంధించిన ధర్మకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, పంచాయతీ అధికారులు, విద్యుత్ శాఖ, వైద్య శాఖ మరియు పోలీస్ శాఖ అధికారులతో పీలేరు యప్ఎసి తహశీల్దార్ శివ కుమార్‌సమావేశంనిర్వహించారు.ఈసమావేశంలో మహా శివరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగాసజావుగా నిర్వహించబడేలా అన్ని విభాగాలు సమన్వ యంతో పనిచేయాలని సూచించబడింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన భద్రతా సౌకర్యాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు తెలియజేయడం జరిగింది.ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని, భక్తులందరూ భక్తిశ్రద్ధలతో తమ మొక్కుబడులు తీర్చుకోవాలని, రద్దీగా ఉన్న సమయంలో తమతో వచ్చిన కుటుంబ సభ్యులు తోపాటు తమ పిల్లలపై జాగ్రత్త వహించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే అధికారులు అనధికారులు, ప్రజలకు మరియు భక్తులకు ఆయన ముందస్తు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా పండిట్ దీల్ జీ సంస్కరణ దివాస్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరులో మండల బీజేపీ అధ్యక్షులు పెదబల్లె వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీజేపీ నాయకులతో కలిసి పండిట్ దీల్ జీ సంస్కరణ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పండిట్ దీల్ జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరంఆయనదేశంకోసంచేసినసంస్కరణలు,సేవాభావం, సమాజాభివృద్ధికి చేసిన కృషిని నాయకులు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ముకుందస్వామి,అతికారిరవి,అంకిరెడ్డి,శ్రీనివాసరాజు (ఎల్ఐసి), టీ. మల్లికార్జున్ రెడ్డి, కాశీ విశ్వనాథ్, సుబ్బరాయుడు, లోమడ శివారెడ్డి పాల్గొన్నారు.

# గుండాల కోన మహాశివరాత్రి ఉత్సవాలకు తిరుపతి జిల్లా కలెక్టర్కు ఆహ్వానం

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** చిట్వేలి ,మండల పరిధిలోని నగిరిపాడు ,పంచాయతీ పెద్దూరు గ్రామం నుండి 8 కిలోమీటర్ల అడవి తల్లి ఒడిలో వెలసిన గుండాల కోన కర్మాటేశ్వర స్వామి, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం, ఆలయ చైర్మన్ బి రాజశేఖర్, ట్రెజరర్ రామచంద్ర యాదవ్, తిరుపతి జిల్లా కలెక్టర్ ను ఆహ్వాన పత్రిక అందజేసి స్వామివారి దర్శనానికి ఆయనను ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ రాజశేఖర్, మాట్లాడుతూ కర్మాటేశ్వర స్వామి, దేవస్థానానికి కలెక్టర్ ని రావాలని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగిందని తెలియజేశారు. మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు జరిగే కార్యక్రమానికి అధికారుల సహకారం కూడా అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు ఢీకొని బాలికకు గాయాలు

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ బస్సు ఢీకొని బాలికకు గాయాలైన సంఘటన ఖాజీపేట ఎంపీడీవో ఆఫీస్ వద్ద బుధవారం జరిగింది. ఖాజీపేటకు చెందినబాలిక ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతోంది.బుధవారం సాయంత్రం స్కూల్‌వ్యాన్‌దిగిఇంటికివెళ్లే క్రమంలో రోడ్డు దాటుతుండగా బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలికకు గాయాలయ్యాయి. స్థానికులు అంబులెన్స్‌కు సమాచారమిచ్చారు.బాలికకడపలోనిప్రైవేట్ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది

## స్టాఫ్ నర్స్ పై సస్పెన్షన్ వేటు

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** ఎట్టకేలకు బ్రహ్మంగారి మఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ వై రామలక్ష్మమ్మ సస్పెన్షన్ వేటు పడింది. గత ఆదివారం కాళహస్తికి చెందిన ఒక భక్తుడు కళ్ళు తిరిగి పడిపోగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు అక్కడ సిబ్బంది ఎవరు లేకపోవడంతో మైదుకూరుకు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. దీనిపై పత్రికల్లో కథనాలు రావడంతో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మల్లేష డిఎంహెచ్వో నాగరాజు రెండు రోజులపాటు విచారణ చేసి జిల్లా కలెక్టర్ గారికి నివేదించారు దీనిపై కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ రీజినల్ డైరెక్టర్ రామకిడ్డయ్య బుధవారం స్టాఫ్ నర్స్ వై రామ లక్ష్మమ్మను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

## పొలతల క్షేత్రాన్ని సందర్శించిన సీఐ చల్లని దొర

### మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యాలపై దృష్టి



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** విశిష్ట శైవ క్షేత్రాలలో కడప జిల్లాకు తలమాణికంగా ఉన్న పొలతల మల్లిఖార్జున స్వామి దేవాలయాన్ని బుధవారం నాడుపెండ్లిమర్రి సర్కిల్‌ఇన్స్పెక్టర్ చల్లని దొర సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మహాశివరాత్రి సందర్భంగా యాత్రికుల సౌకర్యార్థం దేవాలయ అధికారులు,సిబ్బంది చేస్తున్న సహాయ సహకారాలను దగ్గరుండి వీక్షిస్తూ వారితోపాటు ఆయనయాత్రికుల వసతిగృహాలు, అధికారుల వసతి గృహాలు, భోజనశాలలునిశితంగాపరిశీలించారు.అలాగే నాలుగుచక్రాలు ఆరు చక్రాలు వాహనాలపార్కింగ్‌కుసంబంధించినబారికేడ్లనుదగ్గరుండి ఏర్పాటు చేయించారు.కార్యక్రమంలోఆయనవెంటదేవాలయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో ఫ్లెక్సీల చించివేత ఘటన...

### పట్టణంలో టీడీపీ యువ నాయకులు సూర్య ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చింపిన గుర్తు తెలియని వ్యక్తులు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో టీడీపీ యువ నాయకులు సూర్య ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లను గుర్తు తెలియని వ్యక్తులు చించివేసిన ఘటన చోటు చేసుకుంది. ఇటీవల టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి పట్టణం అంతా ఫ్లెక్సీలు వేసిన టీడీపీ యువ నేత సూర్య కడప జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే తనయుడు కొండారెడ్డి పేరుతో శుభాకాంక్షలు తెలుపుతూ తెలుగుదేశం పార్టీ, నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చించేశారు. దీంతో పరిశీలించిన టిడిపి యువనాయకులుభూమిరెడ్డి సూర్య ప్రతాప్ రెడ్డిప్రొద్దుటూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొందరు కావాలనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారని,సహించేదిలేదనితెలిపారు.ప్రొద్దుటూరులోకవ్వింపు చర్యలు సరికాదని,ప్రశాంతపట్టణంలోరెచ్చగొట్టే చర్యలు దుష్పరిణామాలకు దారితీస్తాయని, బ్యానర్లను ధ్వంసం చేసినవారిని తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.



## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారుల నిర్మాణమే కీలకం

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారుల నిర్మాణమే కీలకమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలోని ములకలచెరువు మండలంలో 90 లక్షల రూపాయల నరేగా నిధులతో... కదిరి రోడ్డు నుండి కనుగొండ రాయ స్వామి దేవాలయం వరకు నిర్మించిన రహదారిని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా నరేగా నిధులతో నిర్మించిన రహదారులపై పలు వివరాలను జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి దయాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ ఆర్థిక సంవత్సరానికి గాను ఈ సంవత్సరం మార్చిలోగా 51 కోట్ల రూపాయల నరేగా నిధులతో పూర్తి చేయాల్సిన రహదారుల నిర్మాణాలను మార్చిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మొత్తంగా 2025-26వ సంవత్సరానికి 75 కోట్ల రూపాయల నరేగా నిధులతో రహదారుల నిర్మాణం పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కార్యక్రమంలో పూర్తి చేయాల్సిన 17 పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేయాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా నిర్మాణంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని, ప్రతి దశలో సాంకేతిక ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు.ప్రత్యేకించి ఎస్సీ, ఎస్టీ ప్రజలు నివసించే గ్రామా లతో అనుసంధానం కల్పించే రహదారులకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద తక్షణ అనుమతులుపొందిపనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వెనుకబడిన వర్గాల నివాస ప్రాంతాలకు మౌలిక వసతులు చేరే విధంగా ప్రాధాన్యతా క్రమంలో ప్రతిపాదనలు సిద్ధం చేసి అనుమతులు పొంది పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదల మరియు సామాజిక అభివృద్ధి సాధనలో మౌలిక సదుపాయాల నిర్మాణమే కీలకమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పం వుడెన్ టాప్స్ (బొంగరం)కు జీఐ ట్యాగ్ కోసం దరఖాస్తు

### మిట్స్ వర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ,మదనపల్లెలోని మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (మిట్స్ - ఐ.పీ.ఎఫ్.సీ) వారు కుప్పం వుడెన్ టాప్స్ (బొంగరం)కు భౌగోళిక సూచిక (జీఐ) ట్యాగ్ కోసం చెన్నై జీఐ రిజిస్ట్రీకి సమర్పించినట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని కుప్పం మండలంలోని కంగుండి దాని చుట్టుపక్కల గ్రామాల ప్రాంతాలలో తరతరాలుగా ప్రసారం చేయబడిన పురాతన కళా నైపుణ్యాలు,స్థానికీకరించిన ముడి పదార్థాల ఎంపిక ఆచార తయారీ పద్ధతుల నిరంతర అభ్యాసం నుండి కుప్పం వుడెన్ టాప్స్ ఉద్భవించే ప్రత్యేకమైన ఉత్పత్తి అని ఆయన పేర్కొన్నారు.ఈ ఉత్పత్తి యొక్క ప్రత్యేక గుర్తింపును రక్షించడం మరియు ప్రోత్సహించడం వైపు ఒక ప్రధాన అడుగుగా,ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పం హ్యాండిక్రాఫ్ట్ ఆర్టిసన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీలిమిటెడ్,చెన్నైలోనిఐపిఆర్ కార్యాలయంలోని భౌగోళిక సూచికల రిజిస్ట్రీకి జిఐ దరఖాస్తును సమర్పించిందని ఆయన అన్నారు.జిఐ రక్షణ ఉత్పత్తి పేరు దుర్వినియోగాన్ని నిరోధిం చడంలో, నిజమైన ఉత్పత్తిదారులకు న్యాయమైన రాబడిని నిర్ధారించడంలోకుప్పం వుడెన్ టాప్స్ మార్కెట్ విలువను పెంచడంలోసహాయపడుతుంద న్నారు. జిఐ అప్లికేషన్‌ను దాఖలు చేయడంలో కుప్పం హ్యాండిక్రాఫ్ట్ ఆర్టిసాన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఈ అప్లికేషన్ ను దాఖలుచేసినట్లు ఆయన అన్నారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ (మిట్స్ - ఐ.



పీ.ఎఫ్.సీ) మరియు మిట్స్ ఆర్ అండ్ డి సెల్ యొక్క చురుకైన ప్రయత్నాలను మిట్స్ యూనివర్సిటీ వ్యవస్థాపక ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రో ఛాన్సులేర్ యెన్.ద్వారకానాథ్,వైస్ ఛాన్సులేర్ డాక్టర్ సి.యువరాజ్,అడ్వైజర్ (ఆర్ అండ్ డి) డాక్టర్ తులసీరామ్ నాయుడు,డీన్ - రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్-డాక్టర్ రవీంద్రనాథ్ చెరుకూరి, అసోసియేట్ డీన్ (ఆర్అండ్‌డి) డాక్టర్ పి. శివయ్య,అధ్యాపక సభ్యులు పాల్గొన్నారు.

# మట్టి పరీక్షలతో ప్రయోజనం

- ప్రతి ఒక్క రైతు మీ పొలంలోని మట్టి పరీక్ష చేయించుకోవాలి
- వ్యవసాయాధికారి అమర్నాథ రెడ్డి




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రైతులు తమ భూమిలో మట్టి పరీక్షలు చేయించు కోవడం ద్వారా మంచి ప్రయోజనం ఉంటుందని మండల వ్యవసాయఅధికారి అమర్నాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని యర్రబల్లె గ్రామంలోని భూములలో మట్టి పరీక్షలు నిర్వహించారు. అనంతరం రైతులతో ఆయన ముఖాముఖి కలిసి మాట్లాడారు. మట్టి పరీక్షలు వేయించడం ద్వారా భూమి ఎంత సారవంతమైనది, వాటి లవణాలను, లాల భూసారం పెంచుకునేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులతో కలిసి పొలాల్లో మట్టిపరీక్షలు చేస్తారని తెలిపారు. అలాగే గురువారము నేడు కానగూడూరు రైతు సేవ కేంద్రం వద్ద కానగూడూరు గ్రామానికి , కృష్ణం పల్లె రైతు సేవ కేంద్రం వద్ద కృష్ణం పల్లి గ్రామానికి, యర్రబల్లె రైతు సేవ కేంద్రం వద్ద యర్రబల్లె గ్రామానికి, మాచనపల్లె , గోపులాపురం, బలక్కివారిపల్లె గ్రామాలలో యూరియా పంపిణీ చేసినట్లు వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి తెలిపారు. కావున ఆయా గ్రామాలకు సంబంధించిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం,ఆధార్‌కార్డుతీసుకుని వెళ్లవలసిందిగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యత

### ఎపి ఎస్పీడీసీ ఎల్ డైరెక్టర్ ఆయూబ్ ఖాన్

**పీలేరు మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో విద్యుత్ శాఖలో సోలార్ విండ్ పంప్ పద్ధతిని ప్రవేశపెట్టి పేదలకు తక్కువ ధరలతో మెరుగైన విద్యుత్ ను సరఫరా చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నామని ఏపీఎస్పీడీసీఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ అయూబ్ ఖాన్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక విద్యుత్ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలు ఎక్కువగాఉండే ప్రాంతాలలో సోలార్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఒక్కొక్క కేంద్రంలో 2 కిలో వోల్ట్ వరకు ఉత్పత్తి చేసి వారికి రాయితీతో విద్యుత్ సరఫరా చేస్తామని విద్యుత్ మిగిలితే ఇతరులకు కూడా సరఫరా చేస్తామని ప్రస్తుతం ప్రాజెక్టుల ద్వారా తయారయ్యే విద్యుత్ లను తగ్గించి సోలార్ గాలి మరలు పంప్ సెట్ ల ద్వారా తయారుచేసి మూడు నెలల తర్వాత సరఫరా చేస్తామని ఈ పథకం ప్రస్తుతం 9 జిల్లాలలో అమలు చేయనున్నామని ఈ తొమ్మిది జిల్లాలకు సంబంధించి 415 మెగా వోల్ట్ ఉత్పత్తి చేసి గృహ వినియోగదారులకే కాక వ్యవసాయానికి రెండు లక్షలపంపుసెట్ల ద్వారా సరఫరా చేస్తామని, ప్రస్తుతం 7.74 లక్షల ఇండ్లు ఉన్నాయని గతంలో సర్వే కూడా చేశామని రానున్న రోజుల్లో విద్యుత్ కొరత ఉండదని



విద్యుత్ ప్రమాదాలు కూడా ఉండవని , సోలార్ విద్యుత్ వినియోగదారులకు బ్యాంకుల ద్వారా రుణసౌకర్యంకల్పిస్తామనిఅయూబ్ ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిజిఎం ఉమాపతి, జిఎం విజయన్, ఈఈ వై చంద్రశేఖర్ రెడ్డి, డి ఈఈ లు అమీర్‌భాష,శివయ్యలతోపాటుపీలేరు ఏఈఖాదర్ ఇల్లాహి,పీలే రూరల్ ఏఈ రామమూర్తి, కేవి పల్లి ఏఈవరప్రసాద్, కలికిరి ఏఈ మక్బూల్ రెహమాన్, వాల్మీకిపురం ఏఈ రాజశేఖర్, కలికిరి అదనపు ఏఈ అరుణ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల



## మంత్రి లోకేష్ బాబుకు పాలాభిషేకం

**చిట్వేలి మేజర్‌న్యూస్** : యువగలం పాద యాత్రలో చెప్పిన మాట తప్పకుండా హామీలను నెరవేర్చేందుకు కృషిచేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబుకు తెలుగుతమ్ముళ్లు బ్రహ్మరథం పట్టారు. బుధవారం, చిట్వేలి మండలంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండల టిడిపి అధ్యక్షులుకాకర్ల నాగార్జున నాయుడు, ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలలో చదువుకుంటున్న విద్యార్థులు విద్యార్థినీలు ఫీజురియంబర్స్మెంట్‌రాకఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ తరుణంలో ఇవ్వగలం పాదయాత్రలో లోకేష్ బాబు దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీను ప్రస్తుతం 1200 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ ప్రకటన చేసిన ఘనత ప్రజల పట్ల ఉన్న విశ్వాసం చాటుకున్న నాయకుడు నారా లోకేష్ అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకుని అన్ని విధాలుగాసేవచేస్తూమనల్నిపొందుతూ ప్రజాక్షేమం కోసం పాటుపడుతున్న లోకేష్ బాబుకు ఈ సందర్భంగాఅభినందనలుతెలియజేస్తున్నా మన్నారు. విద్యార్థుల కళ్ళల్లో ఆనందాన్ని నింపిన సందర్భంగా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలోకాకర్లలారీసుబ్బరాయుడు,మించల బాల కృష్ణ, వెంకటేష్ రాజు, రవిరాజు, రమేష్ బాబు, బాలు రెడ్డయ్య, సుబ్బరాజు, మద్దిన రంగయ్య, మాచిన దేవేంద్ర, నాన్న బాల రమేష్, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లింగారెడ్డి పల్లి గ్రామంలో యూరియా కోసం విరుచుకుపడ్డ ప్రజలు..

**కలసపాడు మేజర్ న్యూస్** :
కలసపాడు మండలంలో యూరియా కొరత లేకుండా చూడాలి. మండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామపంచాయతీలో సుమారు 7 గ్రామాల రైతులకు యూరియా పంపిణీ చేయాల్సి ఉంది. అందులో రైతులకు ఒక్కొక్క పాస్ బుక్ కు ఒక్క బస్తా యూరియా ఇచ్చినా కూడా సరిపోవటం లేదని ఏవో సుస్మిత అన్నారు. అయితే బుధవారం స్థానిక సచివాలయానికి 220 యూరియా బ్యాగులు రావడంతో రైతులందరూ క్యూ కట్టారు. ఈ నేపథ్యంలో అగ్రికల్చర్ అధికారి ఎవరికి ఇవ్వాలో దిక్కు తెలియని స్థితిలో ఉన్నారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు మాట్లాడుతూ పాస్ బుక్కులు ఇద్దరు ముగ్గురు వచ్చి రాసుకొని పోవటం, ఒక్కొక్కరు రెండు మూడు పేర్లు రాపించుకోవడం వల్ల వెనుకబడిన రైతులకు ఏమి అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనుక ఉన్నతాధికారులు ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క రోజు చొప్పున వారు మాత్రమే వచ్చి తీసుకొని పోయేటట్లు చర్యలు తీసుకుంటే బాగుంటుందని ప్రజల అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై వ్యవసాయ శాఖ సంరక్షణ మరియు పర్యవేక్షణ అధికారి మురళీధర్ రెడ్డిని వివరణ కోరగా ప్రతి ఒక్క రైతుకు యూరియా అందిస్తామని వచ్చిన కాడికి వారి వారి అవసరము చొప్పున ఎకరాకు ఒక పాస్ బుక్‌కు బస్తా యూరియా వంతున ఇచ్చేటట్టు చర్యలు తీసు కుంటామన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా తిరిగి ఇంకొక లోడును ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.

# తిరుమల ఎక్స్ప్రెస్ ట్రైన్‌కు యర్రగుంట్ల లో స్టాపింగ్ సౌకర్యం కల్పించాలి

## టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్**: తిరుమల ఎక్స్ప్రెస్ ట్రైన్‌కు యర్రగుంట్లలో స్టాపింగ్ సౌకర్యం కల్పించాలని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమల ఎక్స్ప్రెస్ ట్రైన్ కూడా కడప, తిరుపతి, విజయవాడ మీదుగా వైజాగ్ వెళ్తుందని, నీటి కోసం ఈ ట్రైన్‌ను కొండాపూరంలో నిలిపే బదులు యర్రగుంట్ల లో నిలిపితే ప్రయోజనకరమని వివరించారు. ప్రస్తుతం అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రొద్దుటూరు - కంభం, నంద్యాల - కర్నూలు రైలు మార్గం ఏర్పాటు పనులపై దృష్టి సారించాలని కోరారు. గతంలో కడప - బెంగళూరు రైలు మార్గం కోసం 2014-19 మధ్య కాలంలో టిడిపి ప్రభుత్వం పెండ్లిమర్రి వరకు పనులు నిర్వహిస్తే వైసీపీ ప్రభుత్వం ఆ పనులను అటకెక్కించిందని విమర్శించారు. కడప నుంచి పులివెందుల, ముదిగుబ్బ మీదుగా కదిరికి రైలు మార్గం పూర్తి చేయడం వలన కడప నుంచి బెంగుళూరు కు నేరుగా రైలు సౌకర్యం వుండేదని, కానీ ప్రస్తుతం మచిలీపట్నం -ధర్మవరం ఎక్స్ప్రెస్ ట్రైన్ వెళ్తున్న మార్గంలో నూతన రైలును బెంగుళూరు కు కేటాయించడం వలన ప్రస్తుతం ప్రొద్దుటూరు, కడప, యర్రగుంట్ల నుంచి బెంగుళూరు వెళ్లే ప్రజలకు ప్రయోజనకరమన్నారు. అదేవిధంగా నంద్యాల నుంచి పాణ్యం వరకు రైలు మార్గం ఏర్పాటు చేసి, కర్నూలుకు కనెక్టివిటీ చేయడం వలన హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణికులకు దూరం తగ్గుతుందని వివరించారు. దీంతో పాటు ప్రొద్దుటూరు నుంచి మైదుకూరు, పోరుమామిళ్ల మీదుగా గిద్దలూరు వరకు రైలు మార్గం ఏర్పాటు చేసి, కంభం వరకు రైలు సదుపాయం వుంటే విజయవాడ కు వెళ్లే ప్రయాణికులకు దూరం తగ్గుతుందనితెలిపారు. అదే విధంగా ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ లో యర్రగుంట్ల రైల్వే స్టేషన్ తరహాలో పెయిడ్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుత. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలసమన్వయంతోఇవిసాకారం అవుతాయనిఆశాభావంవ్యక్తం చేశారు. టిడిపి నాయకులు కామిశెట్టి బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని, ఇందుకు నిదర్శనమే గత వైసీపీ పాలనలో నష్టాల్లో వున్న కారణంగా వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయాలని యోచిస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుండి 2వేల కోట్ల రూపాయల నిధులు తెప్పించుకొని వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను లాభాల్లోకి తీసుకుని వచ్చి, ప్రైవేటీకరణ కాకుండ ఆపారని వివరించారు. కాగా గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన 1200 కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ కూడా కూటమి ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థులకు ప్రయోజనం కల్పించిందని తెలిపారు.వైజాగ్‌ను ఏఐహబ్‌గాచేయడంతో పాటు, వైజాగ్‌లో మెట్రో రైల్వే ప్రారంభిస్తూ 40 శాతం కేంద్రప్రభుత్వం నిధులు, 60 శాతం అంతర్జాతీయ ఫైనాన్స్‌సంస్థలసహకారంతోఏర్పాటు చేయనున్నారు.అదేవిధంగా గత ప్రభుత్వంలో అధ్వాన్నంగా వున్న రోడ్ల స్థానంలో కూటమి ప్రభుత్వం నూతన రోడ్డు మంజూరు చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు కూనపూరి రాము నాయుడు, టప్పా మహబూబ్ బాష పాల్గొన్నారు.

# జాతీయ సార్వత్రిక సమ్మెకు ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ మద్దతు

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :**
భారతదేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు 12 ఫిబ్రవరి న నిర్వహించే జాతీయ సారవత్రిక సమ్మెకు అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య మద్దతు ప్రకటించిన సేపథ్యంలో ఏపీ ఎన్జిజివోస్ నిర్ణయం మేరకు సమ్మె కు మద్దతుగా సశీఘిభావంగా కార్యక్రమం నిర్వహించాలని ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి నిత్యపూజయ్య తెలిపారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ నూతన కార్మిక చట్టం రద్దు,వేతన సవరణ తక్షణ అమలు, పిఎఫ్‌ఆర్డీఏ చట్టం రద్దు పెండింగ్ బకాయిలు చెల్లింపు చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణ, ఫించనర్లకుఅదనపు క్వాంటాం అమలు, ఉద్యోగుల కోసం మెమో 52 అమలు వంటి డిమాండ్స్ సాధన కోసం మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. కావున గురువారం మధ్యాహ్నం 1 గంట నుండి 2 గంటల వరకు కడప జిల్లా కలెక్టరేట్ ఎదుట భోజనవిరామసమయం లో ఉద్యోగుల సంఘీభావ ప్రదర్శన నిర్వహించాలని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కడప జిల్లా శాఖ నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు, కార్మిక సంఘం నాయకులు, పెన్షనర్లు అధిక సంఖ్య లో పాల్గొని ఈ కార్యక్రమం ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తిమ్మారెడ్డి,శ్రీనివాసులునరసింహారెడ్డి, బాలపుల్లయ్య, రాజశేఖర్,పద్మనాభం, సుహాసిని, శ్రీను,సిటీ నాయకులుచిన్నయ్య,సాంబశివ రావు పాల్గొన్నారు.




# నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పెనగలూరు మండల పార్టీ అధ్యక్షుడు



**పెనగలూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు నియోజవర్గం పెనవలూరు మండలంలోని టిడిపి కార్యాలయం నందు నాలో లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తెలుగుదేశం పార్టీ పెనగలూరు మండలం అధ్యక్షుడు ఎంజర్ల నారాయణరెడ్డి ఈ సందర్భంగా ఎంజర్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో విద్యార్థులకు, యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని 2024 - 25 సంవత్సరానికి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను దాదాపు 1200 కోట్ల రూపాయలను విడుదల చేయడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ థాంక్యూ నారా లోకేష్ అంటూ పలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో షేక్ షామీర్ భాష, కోలా మురళి, తాటిపోయిన దాన, పుచ్చకాయల రవికుమార్,రాంప్రసాద్ నాయుడు మరియు టిడిపి కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# వెలిదండ్ల శ్రీ రామాలయంలో భాగవత సప్తాహం ఘనంగా ముగింపు



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని వెలిదండ్ల గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించిన భాగవత సప్తాహ శ్రవణ యజ్ఞం చివరి రోజున బుధవారం విజయవంతంగా ముగిసింది. గత ఏడు రోజులుగా కొనసాగిన ఈ భాగవత పఠనాన్ని దంతలపల్లి భాగవత భక్త సమాజం దాతల సహకారంతో ఘనంగా నిర్వహించింది.ఈ సందర్భంగా ఆలయం చుట్టూ మహిళలు కలశ ప్రదర్శన నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం భాగవత పండితులకు ఘనంగా సన్మానం చేపట్టారు.దంతలపల్లి సమాజం అధ్యక్షులు కర్ణ రామకంచిరెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఈ భాగవత సప్తాహం ప్రతి సంవత్సరం జరిపిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ భాగవత సప్తాహం చదివించడం వల్ల గ్రామంలో శాంతి చేకూరుతుందని అలాగే వర్షాలు బాగా కురిసి పాడిపంటలతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉంటారని గ్రామస్తుల నమ్మకం అని వారు తెలిపారు అలాగే భాగవత పండితులకు , ఏడు రోజులపాటు అల్పాహారం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మానవతా సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలకు ట్యాంకు వితరణ




**సుండుపల్లి మేజర్ న్యూస్** : మానవతా సంస్థ టీ సుండుపల్లి వారి సహకారంతో టి సుండుపల్లి మండలంలోని పెద్ద మాదిగ పల్లి ప్రాథమిక పాఠశాలకు 500 లీ. కెపాసిటీ గల వాటర్ ట్యాంకును ఉచితంగా అందజేయడం జరిగింది. 65 మంది విద్యార్థులు గల పెద్ద మాదిగ పల్లి ప్రాథమిక పాఠశాల లో నీటి కొరత ఉందన్న కారణంగా ఆ పాఠశాల ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు 3500 విలువగల ట్యాంకును ఇవ్వడం జరిగింది మానవతా సంస్థ వారు మా పాఠశాలకు ట్యాంక్ ఇవ్వడం చాలా సంతోషకరమని మరియు ఆ సంస్థకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయుచున్నాము అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముబారక్‌భాషాతెలియజేశారు.కార్యక్రమంలో మానవతా సభ్యులు రిటైర్డ్ ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి ఉమ్మడికడప జిల్లా ఆర్థికకార్యదర్శిహరికుమార్‌భగీరథరెడ్డి ఓబులేసు నాగయ్య గంగయ్యపాఠశాలఉపాధ్యాయులుగణపతిమురళీధర్‌రాజుశాంతి పాల్గొన్నారు

# తిరుమలేశుని గురించి మాట్లాడే నైతిక హక్కు ఆకేపాటికి లేదు

- వెంకటేశునికే పంగనామాలు పెట్టిన ఘనత ఆకేపాటి ది
- మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్య నాయుడు



**రాజంపేట, మేజర్ న్యూస్;** వెంకటేశ్వర స్వామికి పంగనామాలు పెట్టిన వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటికి తిరుమలేశుని గురించి లడ్డు గురించి మాట్లాడే అర్హత లేదని రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్య నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామికే 2021 లో భూమిని రాసిచ్చి, అదే భూమిని 2023 లో మీ కుటుంబ సభ్యులకి ఎలా రాసిచ్చావో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీటీడీ నిధులతో నీ ఎస్టేట్లో కళ్యాణ మండపాలన నిర్మించుకొని తిరిగి స్వామివారికి రాసిచ్చిన భూమిని ఎలా కుటుంబ సభ్యులకు రాసిచ్చావో తెలపాలన్నారు. ఆ భూమి అసలు ఆర్ఎస్ఆర్ ప్రకారం వేరొకరిది అయితే నీకు ఎలా హక్కు కలిగిందో ఆకేపాటి సమాధానం చెప్పాలని, వారి దగ్గర కొన్నావా లేక కొట్టేసావా అని ప్రశ్నించారు. ప్రతి ఏడాది నువ్వు పాదయాత్ర చేసేది చేసిన పాపాలు కడుక్కోడానికాలేకా కొత్త పాపాలు చేయడానికి అని, తిరుమల శ్రీవారికి ఇచ్చిన భూమిని తిరిగి కబ్జా చేయడం అంటే నీ కంటేపాపాత్ముడుఉన్నాడాఅనివిమర్శలు గుప్పించారు. ఆకేపాటి గుర్తు పెట్టుకో తిరుమల వెంకన్న గురించి మాట్లాడే నైతిక అర్హత ఏ ఒక్క వైకాపా నాయకుడికి లేదనీ, తిరుమల వెంకన్న కి ఇతర భూములను కబ్జా చేసి దానం ఇవ్వడం కాదనీ, కబ్జాలు,దౌర్జన్యాలు,మోసాలతోనీలాగా చంద్రబాబు ఎదగలేదనే విషయం గుర్తు పెట్టుకోవాలని, డైవర్షన్ పాలిటిక్స్ అంటే 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలే మీ పార్టీని రాష్ట్రం నుంచి డైవర్షన్ చేశారనీ అది అసలైన డైవర్షన్ అంటే అని ఆయన ఎద్దేవా చేశారు. వందల ఎకరాలు ప్రభుత్వ భూములను కబ్జాచేసి,కుటుంబసభ్యుల పేరిట ఎస్టేట్లు నిర్మాణం చేసుకొని,ప్రభుత్వ విచారణ ఎదుర్కోలేక కోర్టు ద్వారా స్టే తెచ్చుకున్న నువ్వు కూడా తిరుమల లడ్డు కల్తీ గురించి మాట్లాడడం హాస్యాస్పద మని,లడ్డులో ఉపయోగించే నెయ్యిలో కల్తీ లేదు అంటే అర్థం అసలు అది నీ కాదని,కెమికల్స్ తో తయారు చేశారని చెబుతుంటే దొంగ పనులు అలవాటుపడ్డవారికి అసలు విష యంబోధపడడం లేదన్నారు.దమ్ముంటే ఆకేపాడులో వెంకటేశ్వర స్వామికి ఇచ్చిన భూములు ఎవరివి, ఎక్కడ నుంచి వచ్చాయి,ఎవరు కొన్నారు,ఎవరు అమ్మారు అనే విషయాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. భక్తి ముసుగులో భగవంతుని కూడా మోసం చేయగల మీరు లడ్డు కల్తీ విష యంలో మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు. ముఖ్యమంత్రిచంద్రబాబునువిమర్శించే అర్హత ఆకేపాటికాని,ఆయనపార్టీకిగాని,వైకాపా అధినేత జగన్‌రెడ్డికానీ లేదనీ, జాతీయ మీడియాలో కూడా జగన్ రెడ్డి వ్యవహారం,వైకాపా లడ్డు వ్యవ హారంపై స్పష్టమైనఆధారాలతోకడిగిపారే స్తుంటే,తల ఎక్కడ పెట్టుకోవాలో తెలియకఅడ్డగోలు ఆరోపణలు చేసు న్నారన్నారు. భక్తిముసుగులోభక్తుల మనోభావాలను దెబ్బతీయడం,కెమికల్స్‌తోకల్తీ చేయడం చూస్తుంటే వైకాపా ప్రభుత్వంలో జరిగిన లడ్డు కల్తీ వ్యవహారం లో ఆకేపాటి కూడా భాగం ఉన్నట్లు స్పష్టంగా అర్థంఅవుతుందనీ,అలాగేరాష్ట్రంలో ఎక్కడ భూములు ఉన్నా నిలువ దోపిడి చేయడం జగన్ రెడ్డి నైజం అని, అధినేత అలా ఉంటే మరి ఆకేపాటి ఏలాఉంటారనీ,ఇప్పటికే చేసిన పాపానికి వైకాపాకీ ప్రజలు బాగా బుద్ధి చెప్పారనీ, ఇంకా వెంకటేశ్వర స్వామితో ఆటలాడుతున్న జగన్ రెడ్డికి,వెంకటేశ్వర స్వామికి కేటాయించిన భూములు కాజేసిన ఆకేపాటికి తగిన శాస్తి తప్పదనీ హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు
- 7,20,000 ల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**రాజంపేట,మేజర్‌న్యూస్;** రాజంపేట నియోజక వర్గ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అనారోగ్య సమస్యలు,ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా చేయూతను ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.బుధవారం నాడు స్థానిక నియోజక వర్గ పార్టీ కార్యాలయం నందు 7,20,000 ల చెక్కులను 9 మంది లబ్ధిదారులకు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు లబ్ధిదారులకు సహాయ నిధి చెక్కులను అంద జేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పేద ప్రజల ఆరోగ్య సమస్యల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరంతరం ఆర్థిక సహాయం చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.అదేవిధంగా అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుం బాలకు ఈ సహాయం ఎంతో ఉపశమనా న్నిస్తుందని చమర్తి తెలియజేశారు.అంతకముందు సీఎం సహాయనిధి దరఖాస్తు చేసుకున్న వెంటనే ఆర్థిక చేయూత అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి,నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురుతెలుగుదేశంపార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలుఅభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి



## రాజంపేట సబ్ కలెక్టర్ భావన

**సిద్ధవటం, మేజర్‌న్యూస్ ;** మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా సిద్ధవటం మండలం లోని వంతాటిపల్లి గ్రామం లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి కోనకు ఈనెల 13 నుండి 16 తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రాజంపేట సబ్ కలెక్టర్ భావన అధికారులకు సూచించారు. నిత్య పూజ కోనలో బుధవారం ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ భక్తుల కోసం పంచలింగాల గుడి వద్ద మరియు సన్ని ధానంలో 2 వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని పి కొత్తపల్లి వైద్య సిబ్బందికి సూచించారు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలని, పంచలింగాల గుడి వద్ద చిన్న చిన్న దుకాణ దారులు భక్తులకు ఇబ్బంది లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు పంచలింగాల గుడి వద్ద నుండి సన్నిధానం వరకు రాత్రి వేళలో భక్తులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సన్నిధానంలో తోపులాటలు జరగకుండా ప్రతి ఒక్కరికి దర్శనం కలిగే విధంగా క్యూ లైన్ ఏర్పాటు చేయాలని పంచలింగాల గుడి వద్ద భక్తులు వెళ్లే కాలినడకన మార్గంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా





చూడాలని క్యూ లైన్ లో ఉన్న భక్తులకు శీతల పానీయాలు మజ్జిగ అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కడప ఆర్టీవో జాన్ ఇర్విన్ ఏ ఎస్ పి, మనోజ్ రామ్, నాథ్ హెగ్డే, సబ్ డి ఎఫ్ ఓ స్వామి వివేకానంద, విద్యుత్ ఏడి, సుబ్రహ్మణ్యం, ఆర్అండ్‌బి డి ఈ షేక్ షావలి, మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు, ఫారెస్ట్ రేంజర్ కళావతి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారాజు, ఎస్సై హారిక ఇంచార్జ ఈవో శ్రీధర్, డిఆర్ఓ ఓబులేసు ఆర్ ఐ ప్రసాద్ , డిప్యూటీ ఎంపీడీవో మెహతాబ్ యాస్మిన్, ఏపీవో నరసింహులు, ఆలయ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ యాదవ్, తదితర మండల అధికారులు ఆలయ సిబ్బంది చంద్ర పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయను ఆదర్శంగా తీసుకోవాలి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** సమాజంలో మానవతా విలువలు దేశభద్రత అభివృద్ధి సంక్షేమం కోసం పరితపించిన మానవతావాది సిద్ధాంతకర్త, అంత్యోదయ స్ఫూర్తిప్రధాత భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకుల్లో ప్రముఖులు పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా బుధవారం అట్లూరు మండలం రెడ్డిపల్లి గ్రామం లో కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తమ్మినేని ఆంజనేయులు నివాసంలో అట్లూరు మండల బిజెపి సమన్వయకర్త, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ బడుగు బలహీన వర్గాల పక్షాన అండగా నిలుస్తుందని రాజకీయ పార్టీలలో కార్యకర్తలను లీడర్లుగా చేసినటువంటి పార్టీ ఏదైనా ఉందంటే అది బిజెపి మాత్రమే అని పేర్కొన్నారు బీజేపీ పార్టీ క్రమశిక్షణ, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం అని కొనియాడారు కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తమ్మినేని ఆంజనేయులు మాట్లాడుతూ రాజకీయాలలో మానవతా దృక్పథం ఉండాలని సూచించిన మహనీయుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని భవిష్యత్ తరాలకు ఆయన ఓ దిక్సూచి అని ఆయన కన్న కలలను దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందిస్తూ సాకారం చేస్తున్నాడని ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమం లో అట్లూరు మండల బిజెపి పార్టీ కో కన్వీనర్ తిరుపాల్, కిసాన్ మోర్చా నాయకులు తమ్మినేని శివ ప్రసాద్, బిజెవైఎం జిల్లా నాయకులు ఓబులేష్, బిజేపీ పెండ్లిమర్రి అధ్యక్షుడు గౌతమ్ రెడ్డి, బిజెపీ నాయకులు చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి ఎంపిక ప్రకారమే జీవపరిణామం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రకృతి ఎంపిక ప్రకారమే జీవపరిణామం జరిగిందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాలేష సాహెబ్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కాలేజిలో "హూ యామ్ ఐ" కార్యక్రమం ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాలేషా మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న ఎనిమిది వందల కోట్ల మంది ఏక కణం నుంచి వచ్చారని, ఈ విషయాన్ని డార్విన్ తన ఆరిజిన్ అఫ్ స్పిసిస్ గ్రంథంలో వివరించారని, కానీ మనం ఇప్పటికీ కులం, మతం పేరుతో విభజన చెంది ఒకరిని ఒకరు ద్వేషించు కుంటున్నామని తెలిపారు. ఇప్పటికీ రాజకీయ దురుద్దేశ్యంతో చింపాంజీ నుంచి, కోతి నుంచి మానవ పరిణామం చెందడాన్ని మేము చూడలేదు కాబట్టి మేము నమ్మమని వితండవాదం చేస్తున్నపాలకులు ఉన్న తరుణంలో, జీవ పరిణామంను పాఠ్యపుస్తకములు నుంచి తొలగించిన సందర్భంలో దీని అవసరాన్ని, డార్విన్ చెప్పిన సత్యాన్ని ప్రజలకు వివరించేందుకు విద్యార్థులలో అవగాహన కార్యక్రమాలను జేవివిగా చేస్తున్నామని డాక్టర్ కాలేషా అన్నారు. మానవులు హోమో సేపియన్స్ అనే తెగగా ఆఫ్రికాలో ఏర్పడి ఈ భూప్రపంచం అంతా విస్తరించారని, కానీ ఇప్పుడు దేశాల పేరుతో శత్రుత్వం ఏర్పరుచుకొని మనం అంతా ఒక్కటే అనే సత్యాన్ని మరిచిపోతున్నామని అన్నారు. వాతావరణ పరిస్థితులను బట్టి మనిషి రంగులు ఏర్పడతాయని సైన్సు వివరిస్తుంటే మనం చర్మ రంగులను బట్టి మనిషి ఉన్నత్తుడు, కాదు అనే తేడాలను చూపుతున్నామని వివరించారు. ఇలా దేశం పేరుతో, రంగు పేరుతో, మతం పేరుతో, కులం పేరుతో మనలో మనం కొట్లాడుకుంటుంటే, చంపుకుచస్తుంటే కార్పోరేట్ దోపిడీ దారులు మనల్ని దోచుకుంటున్నారని తెలిపారు. కావున మనుషులంతా ఒకటే అనే భావన కలిగిన నాడు మనం సమైక్యంగాఅభివృద్ధిచెందుతామనిఅన్నారు.కార్యక్రమంలోజెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, రాష్ట్ర కమిటి సభ్యులు సునీత, జిల్లా గౌరవ సలహా దారులు గోపినాథరెడ్డి, జెవివి నాయకులు, రాజేష్, హేమంత్ కుమార్, జిటి ఈశ్వరయ్య,రవిబాబు,వరలక్ష్మి,కాలేజిఅధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.





# సమస్యల సాధనకు ఉద్యమాలే శరణ్యం

ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పాల కొండయ్య

మైదుకూరు మేజర్‌న్యూస్: ఆర్థిక ఆర్థికేతర సమస్యల సాధనకు ఉద్యమాలే శరణ్యం మని ఎస్టియు కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పాల కొండయ్య అన్నారు. బుధవారం సాయంత్రం మైదుకూరు బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 13వ తేదీన రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కడప కలక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడి 20 నెలల కాలం దాటిపోయినా ఇంతవరకు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావలసిన ఆర్థిక బకాయిలు చెల్లించక పోవడం దారుణమన్నారు. పీఆర్సీ కమిటీని నియమించి వెంటనే 30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. బోధనేతర కార్యక్రమాల వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నారని వాటిని తొలగించి విద్య పట్ల శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సీపీస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం తీసుకువస్తామని చెప్పి ఇంతవరకు దానిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిపిఎస్ ఉద్యోగులను మోసం చేయడమేనని వారు తెలిపారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆర్థిక పరమైన హామీలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇలియాస్ అహమ్మద్, ఎస్టియు నాయకులు రామ్మోహన్,సుబ్బరాయుడు,విజయ్, ఉపాధ్యాయులు తవ్వ ఓబులరెడ్డి, ఆనందరావు, సురేంద్ర నాయక్, రవీంద్రారెడ్డి, మాధవి, స్వర్ణలత, పద్మజ, రమాదేవి, ధనలక్ష్మి, నారాయణమ్మ, నీరజ, స్వర్ణలక్ష్మి, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధ్వర్యంలో దిన్ దయాల్ వర్ధంతి కార్యక్రమం



నందలూరు మేజర్‌న్యూస్: నందలూరు మండలంలో పార్లమెంటరీ జిల్లా అధ్య క్షులు సాయి లోకేష్ మరియు అసెంబ్లీ కోకన్వీనర్ డాక్టర్ అరిగే రాంప్రసాద్ ల సూచన మేరకు భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు అయినటువంటి శ్రీ దీన దయాల్ ఉపాధ్యాయ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా రాయలసీమ జోనల్ ఎస్సీ మోర్చా ఇంచార్జ్ అయిన మొగరాజు రమణయ్య రావడం జరిగినది అలాగే ఈ కార్యక్రమంలో మొగరాజు రమణయ్య ని గోర్ల శ్రీనివాసులు సీనియర్ బిజెపి నాయకులు (బాబు) కలవడం జరిగినది. మరియు నందలూరు మండలం నారాయణరాజు పేటలో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఏ విధంగా లభ్యం అవుతున్నాయో నారాయణ రాజు పేట గ్రామ ప్రజలకు వివరించడం జరిగినది అలాగే గ్రామ ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని పార్టీ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ వద్ద వారి సమస్యలను తెలిపి సమస్యలను పరిష్కారం చేస్తామని తెలియజేయడం జరిగినది మరియు మండల ప్రజల యొక్క వివిధ రకాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మండల తాసిల్దార్‌ని కోరడం జరిగినది దీనికి స్పందించినటువంటి తాసిల్దారు సమస్యలను వెను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షులు వివి రమణ ప్రధాన కార్యదర్శి ఎన్ గిరీష్ , ధనాసి రమణగారు ధనాసి నరసింహులు నందలూరు డిసిసి సహకార బ్యాంక్ శ్రీ మెన్ కమిటీ డైరెక్టర్ ఆంధ్ర శివారెడ్డి నందలూరు మండలం బిజెపి ఉపాధ్యక్షులు సి వి సుబ్బయ్య మండల ప్రధాన కార్యదర్శి రాజబోయిన మహేష్ యువ నాయకులు వీరబల్లి జయకుమార్ రెడ్డి నందలూరు మండల బిజెపి కార్యకర్త రాచూరి మురళి తదితర నాయకులు పాల్గొన్నారు.

# పస్తుల్లో భవన నిర్మాణ కార్మికులు

- గత రెండు సంవత్సరాలుగా నిర్మాణరంగం కుదేలు - ఉపాధి లేక భవన నిర్మాణ కార్మికులు విలవిల - భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాధాకృష్ణ

ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఉపాధి లేక పస్తుల్లో భవన నిర్మాణ కార్మికులు విలవిల లాడుతున్నారని భవననిర్మాణకార్మికసంఘం నాయకులు రాధాకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో కార్మికులు భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కావాలంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికులు నానా అవస్థలు ఎదుర్కొంటు న్నారు. ప్రస్తుతం ఉపాధి లేక ఆకలితో అలమటి స్తున్నారు. కుటుంబ పోషణ కోసం అనేక కష్టాలు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో 80 లక్షలకు పైగా భవన నిర్మాణ పనులను నమ్ముకుని నిర్మాణ కార్మికులు జీవిస్తున్నారనిఅన్నారు.గత రెండు సంవత్సరాలుగా నిర్మాణరంగం కుదర



వడంతో కేవలం నిర్మాణ పనులు నమ్ముకుని జీవిస్తున్న తాపీ మేస్త్రీలు, కార్పెంటర్లు ఎలక్ట్రిషన్స్, ప్లంబర్లు, పెయింట్ కార్మికులు, రాడ్ బెండర్లు, ఫ్లోరింగ్ టైల్స్, తదితర కార్మికులతో పాటు అనుబంధ కార్మికులైనటువంటి ఇటుకల బట్టి, రవాణా కార్మికులు వీటి మీద ఆధారపడి జీవిస్తున్న కార్మికులు ఉపాధి లేక ఇల్లు గడవకపోవడం ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డు ద్వారా 50 సంవత్సరాలు నిండిన వారికి నెలకు 5000 రూపాయలు పెన్షన్ అందించాలని ప్రమాద బీమా సహజ మరణం ప్రసృతి వివాహాల సాయాన్ని రెట్టింపు చేయాలని అన్నారు. కార్మికులకు అవసరమైన పనిముటను ఉచితంగా అందించాలని రైతులు, ఆటో కార్మికుల అందిస్తున్న పథకాలను భవన నిర్మాణ కార్మికులకు కూడా సంవత్సరానికి 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. తిరిగి నిర్మాణరంగంపుంజుకునేలాపేదల ఇంటి నిర్మాణాలతో పాటు నిర్మాణాల అనుమతులు రిజిస్టర్ ధరలను తగ్గించి నిర్మాణ రంగాన్ని పెంపొందించాలనిడిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో మేస్త్రీలు బాలుడు, సూరయ్య, నరసింహ, బాబు ,రామకృష్ణ, దస్తగిరి ,వెంకటస్వామి, రమణారెడ్డి, గంగిరెడ్డి, వెంకటరాముడు ,నాగరాజు, అరుణ్ ,కాజాపీర్ ,రామాంజనేయులు, సుబ్బరాయుడు ,భాష,ఆంజనేయులు ,సుభాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# జూదరుల అరెస్ట్

చెన్నూరు మేజర్ న్యూస్ : చెన్నూరు టౌన్ పరిధిలోని తూర్పు హరిజనవాడ సమీపంలో జూదం ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ కృష్ణారెడ్డి తెలిపారు.జూదరుల వద్ద నుండి పేకముక్కలతో పాటు 2050 రూపాయలనగదుస్వాధీనంచేసుకుని వారి మీద కేసు నమోదు చేశామన్నారు.

# బసినికొండలో వైకాపా రచ్చబండ కార్యక్రమం

- హాజరైన వి.మనూజా రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డిలు - ఘనస్వాగతం పలికిన వాల్మీకి నేత నల్లంకి తేజ

మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా వైఎస్ఆర్సిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రచ్చబండ,జగన్ 2.0 కార్యక్రమాన్ని బసినికొండ పంచాయతీలో బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథులుగాపార్టీ పరిశీలకులు వరపన మనూజా రెడ్డి,యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా వీరికి స్థానిక వాల్మీకి యువనేత నల్లంకి తేజ పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వరపన మనూజా రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ గతంలో వైసీపీ ప్రభుత్వం,మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వాల్మీకుల అభ్యున్నతికి విశేషకృషి చేశారన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ వాల్మీకులకి అండగా ఉన్నామని తెలిపారు.అనంతరం నల్లంకి తేజ మాట్లాడుతూ వాల్మీకులను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే వినియోగిం చుకున్నార న్నారు. భవిష్యత్తులో వాల్మీకుల శ్రేయస్సుకై పాటుపడే పార్టీలకే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.తమకు అండగా ఉంటామని వైసీపీ హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ వలి,నూర్ మొహమ్మద్, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

గాలివీడు,మేజర్‌న్యూస్; నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నట్లు రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం మండలంలోని కుమ్మరపల్లి నుంచి బలిజబెల్లి వరకు ఏర్పాటు చేస్తున్న సిమెంట్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎడాది కాలంలోని ఐదు కోట్ల రూపాయలతో అన్ని గ్రామాలలో సిమెంట్‌రోడ్లు డ్రైనేజీ విద్యుత్ దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. మంచినీటి అద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలో నూతన ఏర్పాటు చేయనున్న టిడిపి ఆఫీసును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కుమార్ రెడ్డి టిడిపి నాయకులు గిదర ధర్మారెడ్డి,శ్రీకాంత్, శివ, భాస్కర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు,అధ్యాపకులు

మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ : ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు దీప బ్లడ్ బ్యాంక్ రాయచోటి ఆధ్వర్యంలో మానవతా విలువలను పెంపొందించే లక్ష్యంతో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని మొత్తం 133 మంది రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత సమాజ సేవలో ముందుండాలని,రక్తదానం లాంటి కార్యక్రమాలు మానవత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు.సేవాభావంతో చేసే ప్రతి చిన్న పని కూడా సమాజానికి ఎంతో ఉపయోగపడు తుంద న్నారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత మానవతా విలువలు పెరుగుతాయని వారు అభిప్రాయ పడ్డారు.రక్తదానం చేసిన ప్రతి విద్యార్థికి వాటర్ బాటిల్ మరియు సర్టిఫికెట్అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.అరుణ్ కుమార్ రెడ్డి సమర్థవం తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో సేవాభావం సా



మాజిక బాధ్యతను పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమని,అందులో భాగంగానే ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ టి.అమర నాథ్ రెడ్డి,అధ్యాపకులు ఈశ్వర్ రెడ్డి,దర్శన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన రైలు మార్గంపై అంత నిర్లక్ష్యం ఎందుకు?

– కడప, బెంగళూరు రైల్వేలైన్ ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరం – ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాయలసీమ సమగ్రాభి వృద్ధికిఉపయోగపడేకడప, రాయచోటి, బెంగళూరు నూతన రైల్వే మార్గంపై అంత నిర్లక్ష్యం ఎందుకు? అనిఏపిసిసిముఖ్యఅధికారప్రతినిధి డా.ఎన్. తులసిరెడ్డి,ఏపి సిఎం చంద్రబాబును ప్రశ్నించారు. రైల్వే శాఖ మంత్రి అశ్విని కుమార్ తో అనేక రైల్వే ప్రాజెక్ట్ లపై చర్చించారని, కడప, బెంగళూరు రైల్వే లైన్ నిర్మాణం గురించి అసలు చర్చించక పోవడం దురదృష్టకరం, శోచనీయం అన్నారు. ఆ ప్రాజెక్ట్ పై ఇప్పటికైన చర్చించి, పనులు ప్రారంభిం చాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే రైతు రుణభారంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలోఉండడం దురదృష్టకరమన్నారు. జాతీయ స్థాయిలో సగటు రైతు రుణభారం రూ.74,121 కాగా, ఆంధ్రప్రదేశ్‌లో రూ.2,45,000 ఉండడం గమనార్హం అన్నారు. గడిచిన ఆర్థిక ఏడాదిలో మొదటి తొమ్మిది మాసాల్లో కాగ్ నివేదిక ప్రకారం ఏపి అగ్రభాగం ఉండడం శోచనీయమన్నారు. యూపి రూ.11315 కోట్లు, ఒరిస్సా రూ.911 కోట్లు, కర్ణాటక రూ.19766 కోట్లు, కేరళ రూ.38124 కోట్లు, తెలంగాణ రూ. 65930 కోట్లు, తమిళనాడు రూ.72130 కోట్లు అప్పు చేస్తే,ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంఅత్యధికంగా రూ.85269 కోట్లు అప్పు చేసిందని తులసిరెడ్డి అన్నారు.

# పోరాటాలతోనే హక్కులను సాధిద్దాం

– ఏఐటియూసి అధ్యక్షుడు బి.రామాంజనేయులు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** పోరాటాలతోనే కార్మిక హక్కులను సాధిద్దామని ఏఐటియూసి పులివెందుల ప్రాంతీయ అధ్యక్షుడు బి.రామంజనేయులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఏఐటియూసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర తెచ్చిన లేబర్ కోడ్స్ వల్ల కార్మిక రంగానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని ఆవేదన వెలిబుచ్చారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసిన మోడీ ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలకు లబ్ది చేకూరుస్తోందన్నారు. ఇంత వరకు అమలవుతున్న కనీస వేతనాల చట్టం, పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్, సంఘం పెట్టుకునే హక్కు లేకుండా చేశారన్నారు. లక్షల కోట్లు పారిశ్రామిక వేత్తలకుదోచిపెడుతున్నారని, అంబానీ, అదానీలకు భూములు, గనులను కట్టబెడుతు న్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, స్కీమ్ గా మార్చి కేంద్రం ఇచ్చే నిధుల్లో కూడా కోత పెట్టారన్నారు. వీటికి అనుకూలంగా రాష్ట్రంలోని టిడిపి కూటమి, వైసిపి మద్దతివ్వడం శోచనీయం అన్నారు. ఈనెల12న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదంచేయాలనివిజ్ఞప్తిచేశారు. కార్యక్ర మంలో కార్యదర్శి కొత్తకాల్వ బ్రహ్మం, కోశాధికారి మల్లేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి చల్లా బాలాజీ, ఉపాధ్యక్షుడు నాగేశ్వర రావు, నాయకులు లోకేష్, రామాంజ నేయులు, చలపతి పాల్గొన్నారు.

# సమ్మర్‌లో కూల్ డ్రింకులు వద్దు.. ఈ జ్యూస్ లే ముద్దు..



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వేడి ఎండలో , వేసవిలో చల్లగా ఏదో తాగాలని అనిపిస్తుంది. వేడి కారణంగా, రోజంతా దాహం వేస్తుంది , గొంతు పొడిగా ఉంటుంది. ఆహారం తినాలని కూడా అనిపించదు. రోజంతా కొన్ని ద్రవాలు తాగుతూ ఉండాలనే కోరిక ఉంది. వేడిని నివారించడానికి, వైద్యులు ద్రవ ఆహారం తీసుకోవాలని కూడా సిఫార్సు చేస్తారు. వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుకోవాలంటే ఆహారంలో కొన్ని పానీయాలను తప్పనిసరిగా చేర్చుకోవాలి. రుచి , ఆరోగ్యంతో నిండిన ఈ పానీయాలను మీరు త్రాగవచ్చు. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది , శరీరం ఆరో గ్యంగా ఉంటుంది. వేసవిలో ఉపశమనం కలిగించే 5 పానీయాలు ఇవే....1. నిమ్మకాయ నీళ్ళు :వేసవిలోనిమ్మకాయనీరు చాలా ఉపయో గకరంగా ఉంటుంది.నిమ్మకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది, ఇది కడుపు , జీర్ణక్రియను బాగా ఉంచుతుంది. నిమ్మకాయ విటమిన్-సిని కలిగి ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవిలోహీట్‌స్ట్రోక్‌ను నివారించడానికి, నిమ్మకాయ షర్బత్‌తాగండి.2. మామిడి రసం: మామిడి రసం, వేడి నుండి ఉపశమనం అందిస్తుంది. రోగనిరోధక శక్తినిబలపరిచే విటమిన్ సి మామిడిలో లభిస్తుంది. మామిడిపండు తినడం వల్ల శరీరం కూడా చల్లగా ఉంటుంది. మామిడి రసం చేయడానికి, మామిడి పండు, గుజ్జును తీసి, అందులో యాలకుల పొడి, రుచికి కాస్త పటిక బెల్లం కలపాలి. ఫ్రిజ్ లో చల్లగాపెట్టుకొనితాగితే చాలా రుచిగా ఉంటుంది.3 పుదీనా లస్సీ: వేసవిలో లస్సీ చాలా ఉపయోగ కరంగా ఉంటుంది. పుదీనా లస్సీ కడుపుకు చాలా మంచిది.ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ , విటమిన్లు ఎసి ఇ ఉన్నాయి. ఇవన్నీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. పెరుగులో శరీరానికి మేలు చేసే ప్రో-బయోటిక్స్ ఉంటాయి.4 కొబ్బరి నీరు: శరీరం హైడ్రేట్‌గా ఉండాలంటే కొబ్బరి నీరు తప్పనిసరిగా తాగాలి. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. కొబ్బరి నీళ్లలో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి, ఇది బరువు తగ్గడానికి సహాయపడు తుంది. కొబ్బరి నీళ్లలో విటమిన్ సి,మెగ్నీషియం , పొటాషియం ఉన్నాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి.5 పుచ్చకాయజ్యూస్: మీరు వేడిని అధిగమించడానికి పుచ్చకాయతోచేసిన పానీయాన్ని కూడా తాగవచ్చు. ఇది రుచిలో చాలా మంచిది , ఆరోగ్యకరమైనది. పుచ్చకాయరసం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పుచ్చకాయ రసంలో కొంత నల్ల ఉప్పు , చక్కెర కల పండి. మీకు కావాలంటే, మీరు రుచి కోసం పుదీ నాను కూడా జోడించవచ్చు. కొద్దిగా నిమ్మరసం వేసి చల్లారాక సర్వ్ చేయాలి. కావున రానున్న ఈ వేసవి కాలంలో కూల్ డ్రింక్స్ ను కాకుండా ఈ సహజ పానీయాలు తాగి ఆరోగ్యాన్ని కాపాడు కుంటూ ఎండ నుంచి ఉపశమనం పొందుదాం....

# 13న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

– ఎస్టియు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి శివారెడ్డి,మధుసూదన్





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఈ 13న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయా లని ఎస్టియు అన్నమయ్య జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి అంకం శివారెడ్డి,పోకల మధుసూదన్ పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా పి.ఆర్.సి కమిటీ ఏర్పాటు,30 శాతం ఐఆర్ మంజూరు, సిపిఎస్ రద్దు ఓపిఎస్ అమలు,2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు మెమో నంబర్ 57 మేరకు తక్షణమే అమలు,పదవి విరమణ పొందిన వెంటనే రావాల్సిన గ్రాట్యూటీ కమ్యూనికేషన్,ఇతర ఫైనల్ పేమెంట్లు,ఉపాధ్యాయులకు రావలసిన ఇతర బకాయిలు చెల్లింపు,ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక రావలసిన నాలుగు డిఏలు మొదలు అంశాలపై రాష్ట్రోపాధ్యాయ సంఘం ప్రారంభించిన మూడు దశల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి కలెక్టర్ కార్యాలయం మదనపల్లి వద్ద నిరసన కార్యక్రమం ఎస్టియు అన్నమయ్య జిల్లా ఆధ్వర్యంలో జరుగు తాదన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, ఎస్టియు సంఘ రాష్ట్ర కౌన్సిలర్లు,జిల్లా కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు,మండల నాయకులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని, అన్నమయ్య జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి అంకం శివారెడ్డి,పోకల మధుసూదన్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 20 మాసాలు గడుస్తున్నప్పటికీ ఎన్నికల సందర్భంలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం సరైన విధానం కాదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ వర్గానికి రావాల్సిన దాదాపు 30 వేల కోట్ల రూపాయల నిధులను వెంటనే విడుదల చేయాలని,2003 డిఎస్సీ వారికి మెమో నెంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ విధానం తక్షణ ము అమలు చేయాలని,రిటైర్డ్ అయిన ఉపాధ్యా యులకు రావలసిన బెనిఫిట్స్ తక్షణమే విడుదల చేయాలని,రావలసిన నాలుగు డిఏలు వెంటనే ఇచ్చి పి.ఆర్.సి కమిటీ ఐఆర్ 30శాతం అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రపంచ యునాని దినం సందర్భంగా వైద్య శిబిరం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** హకీమ్ అజ్మల్ ఖాన్ యునానికి చేసిన సేవలకు గుర్తింపుగా బుధవారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచ యునాని దినం సందర్భంగా స్థానిక వై ఎం ఆర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం లో వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ చర్మ రోగాలు, మోకాలు నొప్పులు, బి పి, షుగర్ వంటి దీర్ఘ కాలిక రోగాలకు మందులు అందజేశారు. 38మంది వైద్య పరీక్షలు పొందారు. ఈ కార్యక్రమంలో కాంపౌండర్ శ్రీనివాసులు, సిఓ ఎం వి సుబ్బారెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వై కోట ప్రాంతంలో ఎలుగుబంటి దాడి, రైతుకు తీవ్ర గాయాలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలంలో వై కోట గ్రామ పంచాయతీ అటవీ సమీపంలోని బీగాల కుమార్ తన పొలంలో వ్యవసాయ పనులు చేస్తుం డగా ఎలుగుబంటి ఒక్కసారిగా దాడి చేసింది. ఈ దాడిలో కుమార్ కు తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆయనను కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గ్రామంలో ఎలుగుబంటి సంచారం వల్ల భయాందోళన నెలకొనడంతో తమను వాటి దాడుల నుంచి రక్షించాలని గ్రామస్తులు అటవీ శాఖ అధికారులను కోరుతున్నారు.

## 28న ఐఎంఏ హాలులో జాతీయ సదస్సు

ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** 'భారతభారతి "సాహిత్య రత్నాకర' పుత్తా పుల్లారెడ్డి సాహిత్యం పై వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 28, మార్చి 1 తేదీల్లో కడప ఐఎంఏ హాల్ లో జాతీయ సదస్సు నిర్వహి స్తున్నట్లు రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ పుత్తా బాలిరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రారంభ, ముగి ంపు సమావేశాలకు అధ్యక్షులుగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి, యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, ముఖ్య అతిథులుగా ప్రొద్దుటూరు శాసన సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,కడప శాసనసభ్యురాలు శ్రీమతి రెడ్డెప్ప రెడ్డి గారి మాధవి రెడ్డి, విశిష్ట అతిథులుగా డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ విశ్వవిద్యాల యం ఉపకులపతి ఆచార్య బి జయరామిరెడ్డి, యోగి వేమన విశ్వ విద్యాలయం కుల సచివులు ఆచార్య పుత్తాపద్మ,పుత్తా పుల్లారెడ్డి వ్యాఖ్యానం చేసిన శృంగార శాకుంతల గ్రంథ ఆవిష్కర్తగా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం( హైదరాబాద్) ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు, సమీక్షకులుగా ప్రసిద్ధ అవధాని డాక్టర్ మేడసాని మోహన్, మహా భారత విజ్ఞాన సర్వస్వం ప్రత్యేక ఉపన్యాసకులుగా ఆచార్య శలాక రఘునాథ శర్మ, గౌరవ అతిథులుగా అలపర్తి పిచ్చయ్య చౌదరి, లెక్కల కొండారెడ్డి, జానమద్ది విజయ భాస్కర్ విచ్చేయనున్నా రన్నారు. రెండు రోజులు జరిగే జాతీయ సదస్సులో పుత్తా పుల్లారెడ్డి రచించిన భారత, భాగవత,రామాయణ,హరి వంశ, మార్కండేయ పురాణ నామ సర్వస్వ ములు, కథా భారతం, మహాభారతానుశీలనం, సంపూర్ణ రామాయణం (వాల్మీకి రామాయణానుసరణం) జైమిని భారతం మొదలైన గ్రంథాలపై 18 మంది పరిశోధకులు పత్ర సమర్పణలు చేస్తారని అన్నారు.

# వక్ఫ్ భూములను కాపాడుకోవడం ప్రతి ముస్లిం బాధ్యత

■ వక్ఫ్ ఆస్తులను దారాదత్తం చేస్తే చూస్తూ ఊరుకోం ■ టిడిపి మైనార్టీనాయకులు ప్రగల్బాలు మానుకోవాలి ■ హితవు పలికిన వైఎస్సార్సీపీ మైనార్టీ నాయకులు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : వక్ఫ్ ఆస్తులను దారాదత్తం చేస్తే చూస్తూ ఊరుకోమని వక్ఫ్ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపైనా ఉందని వైఎస్సార్సీపీ మైనార్టీ నాయకులు పేర్కొన్నారు.బుధవారం టిప్పు సుల్తాన్ మైదానంలో వక్ఫ్ భూమిలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న షెడ్డు వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి వైకాపా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ షమీం అస్లాం,మునిసిపల్ వైస్ ఛైర్మన్ నూర్ ఆజామ్, మైనార్టీ నాయకులు రఫీక్ అహ్మద్,నూర్ మొహిద్దీన్ ఖాన్, రహీం, షఫీ,షెనవాజ్,రహంతుల్లా,తాజ్ బాషా,అబ్దుల్ సమ్మద్,ఎన్.నవాజ్, ఫయాజ్, సయ్యద్ బాషా, జాఫర్,సయిూఫ్,సుహేల్తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా షమీం అస్లాం,రఫీక్ అహ్మద్, నూర్మొహిద్దీన్ఖాన్,నూర్ అజాంలు మాట్లాడుతూ తాము మదనపల్లి నియోజకవర్గంలోని వక్ఫ్ భూములని కాపాడాలని జిల్లా కలెక్టరుకి వినతి పత్రంఅందజేయడంజరిగిందన్నారు.దీనిని జామియా మసీద్ కమిటీ సభ్యులకు,టిడిపి మైనార్టీ నాయకులురాద్ధాంతంచేయడం సబబు కాదన్నారు. అదికాక పవిత్రమైన మసీదు ప్రాంగణంలో



రాజకీయ అంశాలు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.గత వైసీపీ పాలనలో అప్పటి ఎమ్మెల్యే నవాజ్ బాషా వక్ఫ్ భూముల పరిరక్షణకు ఎంతో కృషి చేశారని,టిప్పు సుల్తాన్ మైదానంలో అనుమతులు లేని షెడ్లను తొలగించి,అనుమతులు ఉన్న షెడ్లను యధావిధిగా కొనసాగించడం జరిగిందన్నారు.మాజీ ఎమ్మెల్యే ముఖ్య సూటిగా వ్యవహరించే వ్యక్తి అని, నిజాయితీకినిదర్శనమన్నారు.దీనినివక్రీకరించి పోలీసుల అండతో వైసిపి నాయకులు దౌర్జన్యంగా తొలగించాలని ఆరోపించడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు.మజీద్ కమిటీ సభ్యులు రాజకీయాల్లోకి జోక్యం చేసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు.అంతకంటే టిడిపి కండువాలు కప్పుకుంటే మంచిదన్నారు.టిప్పు సుల్తాన్ మైదానంలోని వక్ఫ్ ఆస్తుల ద్వారా ఇప్పటి వరకు 2.20 కోట్లు వసూలు చేశారని ఆ నిధులన్నీ ఎక్కడికి వెళ్లాయని సూటిగా ప్రశ్నించారు. మదర్సాలు,ముస్లిం మైనార్టీ స్మశాన వాటికలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు.ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం వక్ఫ్ భూమిలో ఏవన్ అనే వ్యాపారులకు కొంత స్థలం కేటాయించడంలో అక్కడ షెడ్డు నిర్మాణం జరుగుతోందన్నారు.ఇందుకు వక్ఫ్ అనుమతిగానే మున్సిపాలిటీ వారి అనుమతి గానీ లేదన్నారు.తాము దానిపై మాట్లాడుతుంటే టిడిపి నాయకులు గుమ్మడికాయల దొంగ భుజాలు తడుముకున్నట్లు వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు.మదనపల్లిలో 40 వేల మంది ముస్లిం జనాభా ఉంటే పూర్వీకుల నుండి టిప్పు సుల్తాన్ మైదానం ముస్లిం ఆస్తిగా ఉందన్నారు.దానిని కాపాడాలని తాము ప్రయత్నిస్తుంటే టిడిపి మైనార్టీ నేతలు మమ్మల్ని హెచ్చరించడం విడ్డూరంగా ఉందన్నారు.అంతేకాకుండా మసీదు భూములు ఆక్రమించుకుంటున్నాడని చెబుతున్న శంకర్ రెడ్డిపై డీఎస్పీకి ముందుగా ఫిర్యాదు చేసింది తామేనని గుర్తుచేశారు.వక్ఫ్ భూములను ఎవరైనా ఆక్రమించాలని చూస్తే అడ్డుకోవడానికి తమతోపాటు వందలాది మంది ముస్లింలు అడ్డుకునేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా టిడిపి మైనార్టీ నాయకులు ఇతరులపై ఆరోపణలు చేయడం మాని వక్ఫ్ ఆస్తులకు పరిరక్షణకు కృషి చేయాలని హితవు పలికారు.

# వెల్లుల్లితో గుండె ఆరోగ్యం రెట్టింపు!

– గుండె ఆరోగ్యానికి రక్షణ కవచంలా పనిచేస్తుంది



**దువ్వూరు, మేజర్న్యూస్ :** వెల్లుల్లి మన వంటింట్లో కనిపించే ఒక మామూలు దినుసు కాదు. ఘాటైన వాసనతో, రుచికి ప్రత్యేకతను జోడించే ఈ చిన్న రెబ్బల్లో అపారమైన ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. శతాబ్దాలుగా ఆయుర్వేదంలోనూ, సంప్రదాయ వైద్య పద్ధతుల్లోనూ దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది. చాలా మంది వెల్లుల్లిని పగటిపూట లేదా ఉదయం పరగడుపున తీసుకోవడం గురించి వినే ఉంటారు. అయితే, రాత్రి పడుకునే ముందు ఒక వెల్లుల్లి రెబ్బను తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి మీకు తెలుసా? అవును. ఈ చిన్న అలవాటు మీ మొత్తం ఆరోగ్యంపై, ముఖ్యంగా రాత్రి సమయంలో శరీరం విశ్రాంతి తీసుకునే ప్రక్రియపై ఎంతో సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. రాత్రి పడుకునే ముందు వెల్లుల్లి తీసుకోవడం వల్ల మీ రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే శక్తివంతమైన సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్,యాంటీఫంగల్గుణాలను కలిగి ఉంటుంది. రాత్రంతా నిద్రలో శరీరం తనను తాను పునరుద్ధరించుకునేటప్పుడు, ఈ అల్లిసిన్ బాక్టీరియా, వైరస్లతోపోరాడటానికిసహాయపడుతుంది. తద్వారా జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ లభిస్తుంది. గుండె సమస్యలతో బాధపడేవారికి వెల్లుల్లి ఒక వరం అని చెప్పవచ్చు. రాత్రి పూట వెల్లుల్లి తీసుకోవడం రక్తపోటు (బీపీ)ను నియంత్రించడం లో సహాయపడుతుంది. రక్తనాళాలను రిలాక్స్ చేసి, రక్త ప్రసరణ మెరుగుపరుస్తుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడంలో కూడా తోడ్పడుతుంది. రాత్రి సమయంలో గుండెపై ఒత్తిడి తక్కువగా ఉండే సమయంలో వెల్లుల్లి ప్రభావం చూపి, గుండె ఆరోగ్యానికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. రాత్రిపూట వెల్లుల్లి తినడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఇది కడుపులో ఉండే హానికరమైన బాక్టీరియాను తొలగించి, పేగుల్లో మంచి బాక్టీరియా వృద్ధికి తోడ్పడుతుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారికి రాత్రిపూట వెల్లుల్లి తీసుకోవడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుంది. రాత్రి భోజనం తర్వాత దీనిని తీసుకోవడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి కూడా ఇది పరోక్షంగా సహాయపడుతుంది. చాలా మంది రాత్రి పడుకునే ముందు వెల్లుల్లి తినడం వల్ల నిద్ర మెరుగుపడుతుందని చెబుతారు. వెల్లుల్లిలోని కొన్ని సమ్మేళనాలుమనసుకు ప్రశాంతతను చేకూర్చి, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. ఒత్తిడి, ఆందోళన తగ్గితే సహజంగానే నిద్ర త్వరగా పడుతుంది. నిద్ర నాణ్యత కూడా మెరుగుపడుతుంది. కొందరికి వెల్లుల్లి ఘాటు వాసన ఇబ్బంది కలిగించవచ్చు అనుకుంటారు, కానీ చాలా మందికి ఇది రిలాక్సేషన్కు సహాయపడుతుందని అనుభవపూర్వకంగా నిరూపితమైంది. వెల్లుల్లి ఒక సహజమైన డిటాక్సిఫైయర్ గా పనిచేస్తుంది. రాత్రిపూట శరీరం తనను తాను శుభ్రపరుచుకునే ప్రక్రియలో ఉన్నప్పుడు, వెల్లుల్లి తినడం వల్ల శరీరంలోని వ్యర్థ పదార్థాలు. విష సమ్మేళనాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. కాలేయం పనితీరును మెరుగుపరచడంలో కూడా ఇది తోడ్పడుతుంది. రాత్రిపూట వెల్లుల్లి తినడానికి ఉత్తమ మార్గం ఒక పచ్చి వెల్లుల్లి రెబ్బను చిన్న ముక్కలుగా కట్ చేసి, నీటితో పాటు నేరుగా మింగడం. నమిలితే ఘాటు ఎక్కువగా ఉండి, వాసన ఇబ్బంది కలిగించవచ్చు. మొదట్లో ఒక రెబ్బతో ప్రారంభించి, మీ శరీరం ఎలా స్పందిస్తుందో చూసి పరిమాణాన్ని పెంచుకోవచ్చు. దీన్ని పడుకోవడానికి కాసేపు ముందు. ఏదైనా తిన్న తర్వాత తీసుకోవడం మంచిది. ఎందుకంటే కొందరికి ఖాళీ కడుపుతో తీసుకుంటే ఎసిడిటీ లేదా కడుపులో మంట రావచ్చు. ఈ చిన్న అలవాటును మీ దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు లేదా మందులు వాడుతున్నవారు వెల్లుల్లిని తమ దినచర్యలో భాగంగా చేసుకునే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం.

# రెండవ రోజుకి చేరిన రైతుల శిక్షణ కార్యక్రమం

**ప్రొద్దుటూరు,మేజర్న్యూస్ :** మండలంలోని గోపవరం గ్రామంలో వున్న శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాలలో పశుసంవర్ధక ఉత్పత్తి మరియు నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో, ఐసిఏఆర్ – ఎన్నార్సీ సహకారంతో నిర్వహిస్తున్న గొర్రెల పెంపక రంగంలో నికర ఆదాయం ద్వారా రైతుల ప్రగతి అనే శిక్షణ కార్యక్రమం బుధవారం రెండవ రోజు విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ రైతులు పాల్గొన్నారు. ఈ శిక్షణలో భాగంగా రైతులకు గొర్రెలలో కనిపించే పరాన్న జీవుల నిర్మూలన విధానాలు, సాధారణ వ్యాధులు నివారణ చర్యలు, గొర్రెల శరీర నిర్మాణం, వివిధ శరీర భాగాలు, పశువుల అస్థిపంజరం, అలాగే గొర్రెల అంతర్గత అవయవాలపై హ్యాండ్స్–ఆన్ శిక్షణ అందించారు. ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా రైతులకుప్రాయోగికఅవగాహనకల్పించారు. అదే విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పశు సంవర్ధక పథకాలు మరియు వాటిని రైతులు ఎలా సద్వినియోగంచేసుకోవాలోవివరించారు.ఈ కార్యక్రమానికిశిక్షణ సమన్వయకర్త, ఎల్పిఎం విభాగాధి



పతిడాక్టర్ డిఇందిరా మార్గదర్శకత్వం వహించారు. అధ్యాపకులు డాక్టర్జ్ఞాని చరిత, డాక్టర్ సాయికృష్ణ, డాక్టర్ రేవతి, మరియు డాక్టర్ విజయ్,డాక్టర్ గాయత్రి పాల్గొని రైతులకు శాస్త్రీయ సూచనలు అందించారు.ఈశిక్షణద్వారారైతులు గొర్రెల పెంపకంలోశాస్త్రీయపద్ధతులనుఅనుసరించి అధిక నికర ఆదాయం పొందగలరని నిర్వాహకులు తెలిపారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

– టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ – సిఎస్ఆర్ మేనేజర్ రమ్య

– తల్లి జన్మ ఇస్తుంది– రక్తదాత పునః ర్జన్మ ఇస్తారు

– రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ధర్మతేజ



**కడప టౌన్, మేజర్న్యూస్** :‘ భారత భారతి "సాహిత్య రత్నాకర‘ పుత్తా పుల్లారెడ్డి సాహిత్యం పై వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 28, మార్చి 1 తేదీల్లో కడప ఐఎంఏ హాల్ లో జాతీయ సదస్సు నిర్వహి స్తున్నట్లు రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ పుత్తా బాలిరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రారంభ, ముగి ంపు సమావేశాలకు అధ్యక్షులుగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి, యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, ముఖ్య అతిథులుగా ప్రొద్దుటూరు శాసన సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,కడప శాసనసభ్యురాలు శ్రీమతి రెడ్డెప్ప రెడ్డి గారి మాధవి రెడ్డి, విశిష్ట అతిథులుగా డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ విశ్వవిద్యాల యం ఉపకులపతి ఆచార్య బి జయరామిరెడ్డి, యోగి వేమన విశ్వవిద్యాలయం కుల సచివులు ఆచార్య పుత్తాపద్మ,పుత్తా పుల్లారెడ్డి వ్యాఖ్యానం చేసిన శృంగార శాకుంతల గ్రంథ ఆవిష్కర్తగా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం( హైదరాబాద్) ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు, సమీక్షకులుగా ప్రసిద్ధ అవధాని డాక్టర్ మేడసాని మోహన్, మహా భారత విజ్ఞాన సరస్వం ప్రత్యేక ఉపన్యాసకులుగా ఆచార్య శలాక రఘునాథ శర్మ, గౌరవ అతిథులుగా అలపర్తి పిచ్చయ్య చౌదరి, లెక్కల కొండారెడ్డి, జానమద్ది విజయ భాస్కర్ విచ్చేయనున్నారన్నారు. రెండు రోజులు జరిగే జాతీయ సదస్సులో పుత్తా పుల్లారెడ్డి రచించిన భారత,భాగవత,రామాయణ,హరి వంశ, మార్కండేయ పురాణ నామ సర్వస్వములు, కథా భారతం, మహాభారతానుశీలనం, సంపూర్ణ రామాయణం (వాల్మీకి రామాయణానుసరణం) జైమిని భారతం మొదలైన గ్రంథాలపై 18 మంది పరిశోధకులు పత్ర సమర్పణలు చేస్తారని అన్నారు.

# ఫిబ్రవరి 12 ఎల్ఐసి సిబ్బంది సమ్మె

– విదేశీ బీమా కంపెనీలను తిప్పి కొడదాం

– ఎల్ఐసి సంఘాల నేతలు రఘునాథరెడ్డి, వీరభద్రుడు




**కడప సిటీ మేజర్న్యూస్ :** దేశంలోకి విదేశీ బీమా కంపెనీల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12 గురువారం దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్, ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి, ఏజెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి వీరభద్రుడు అన్నారు. స్థానిక బ్రాంచ్ కార్యాలయం ఎదుట లిడివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎల్ఐసిలో తన వాటా షేర్లనుమరోసారిఅమ్మేందుకు ప్రభుత్వం సిద్ధపడుతోందని అన్నారు. ఎల్ఐసి, జిఐసి సంస్థలను బలోపేతం చేయడానికి బదులు కేంద్ర ప్రభుత్వం బయటి వాళ్లను ఎల్ఐసి ఎండిగా నియమించడం తప్పని అన్నారు. అలాగే లేబర్ కోడ్స్ అమలు ఆపాలనీ, ఎల్ఐసిలో మెజారిటీ సభ్యత్వం ఉన్న సంఘాలతో చర్చించి మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో అక్బర్, రమణా రెడ్డి, రాజేంద్ర, వారిజాతమ్మ, శ్రీనివాసులు, రాజు,కుమార్,సాదక్, రవణ కుమారి, శశికళ, గౌస్, సుబ్బయ్య,పాల్గొన్నారు

# జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నా విజయవంతం చేయండి

## - ఎస్ టి యు ఏపీ రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ ప్రభాకర్ పిలుపు



**కలికిరి మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 13న ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళనలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్స్ వద్ద ఎస్ టి యు సంఘం ఆధ్వర్యంలో తమ న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారం కోసం నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన డిమాండ్లు వెంటనే 12వ వేతన సంఘం ఏర్పాటు చేసి 30% మధ్యంతర వృత్తి చెల్లించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులు పెన్షనర్లకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు ప్లే స్లిప్పుల్లో చూపించి వెంటనే చెల్లించాలని, సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షనర్ల విధానాన్ని ఓపిఎస్ ను అమలు చేయాలని,కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 అనుసరించి సెప్టెంబర్ 2024 ముందు నోటిఫికేషన్ ద్వారా నియమించిన ఉద్యోగులందరికి ఓ పి ఎస్ అమలు చేయాలని, పదవి విరమణ పొందిన మరుసటి రోజునే పెన్షన్ సౌకర్యాలు వర్తింప చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన డిఎ బకాయిలు మంజూరు చేయాలని ఈ డిమాండ్ సాధనకై ప్రతి ఉద్యోగి ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి లింగాల మండలంలో ఘన నివాళులు



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఏకాత్మ మానవతావాద దృష్టితో అంత్యోదయ భావనను ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సమాజంలోని చిట్టచివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు అందాలనే సుపరిపాలన మార్గాన్ని చూపిన ఆయనకు నేతలు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు తెర మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆదర్శాలు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆయన చూపిన ఏకాత్మ మానవతావాద దృష్టి నేటి పాలనకు కూడా ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తెర మహేష్ రెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, దస్తగిరి తో పాటు లింగాల గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పుష్పాంజలి ఘటిస్తూ ఘన నివాళులు సమర్పించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సాహంగా సాగింది.

# సమర్పణ దివస్

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు అర్బన్ వన్ పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్రరావు ఆధ్వర్యంలో స్థానిక వైఎంఆర్ కాలనీలోని పట్టణ కార్యాలయంలో ఏకాత్మ మానవతావాదం సిద్ధాంతకర్త, అంత్యోదయ భావం రూపకర్త, నాటి జనసంఘ్ అధ్యక్షులు, నేటి మోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు స్ఫూర్తిప్రదాత, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కంబగిరి, ప్రధాన కార్యదర్శి చెన్నా మోహన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఎన్ కుమారి, మల్లికార్జున రావు, భూమి రెడ్డి భాస్కర్ రెడ్డి చలపతిరావు రాగాల రమణయ్య కార్యదర్శి సురేంద్ర, గంగాధర్ రెడ్డి, పరమేశ్వరరావు, అగ్గారపు వెంకటేశ్వర ప్రసాద్ మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## - ఎస్టీయు జిల్లా ఆర్థిక కార్యదర్శి సుబ్రమణ్యం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలనే డిమాండ్ తో కడప కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఎస్టియు జిల్లా ఆర్థికకార్యదర్శి సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. పోరుమామిళ్లలోని ఎస్టియు భవన్ నందు రీజినల్ కన్వీనర్ క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సంక్షేమం కోసం ఎస్టియు చేపట్టిన దశలవారి పోరాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కడప కలెక్టరేట్ దగ్గర నిర్వహించబోవు ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. 12వపిఆర్సి కమిషన్ ను నియమించి,30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని,30వేలకోట్ల దీర్ఘకాలిక ఆర్థిక బకాయిల చెల్లింపులకు రోడ్ మ్యాప్ ప్రకటించి వెంటనే బకాయిలను చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను ప్రకటించాలని, మెమో57 మేరకు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలని, సిపిఎస్,జిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పెన్షన్ సౌలభ్యాలు పదవీ విరమణ చేసిన మరుసటి రోజు ఉద్యోగికి అందించాలని,కేజీబీవీ మరియు విద్యాశాఖలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. కావున రీజియన్ పరిధిలోని ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు అందరూ కలెక్టరేట్ దగ్గర జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు రమణారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు వాకా చంద్రశేఖర్,చంద్రహాసరెడ్డి, జిల్లాకార్యవర్గ సభ్యులు బాలరాజు,ఆఫీస్ ఇన్చార్జి కస్తూరి శ్రీనివాసులు, మండలశాఖల ప్రధాన బాధ్యులు వి.వి.నారాయణ,ప్రదీప్ , జయరామిరెడ్డి, శ్రీనివాసులు, గురుప్రసాద్, పీర్ భాష,జిల్లాకమిటీ సభ్యులు రవీంద్రబాబు, నారాయణరెడ్డి,రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల నిరసన



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :తిరుపతి జిల్లా రైల్వే కోడూరు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు 8 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం, 43 మంది కార్మికులకు పిఎఫ్ జమ చేయకపోవడం, గత రెండేళ్లుగా పనిముట్లు మరియు ఇతర సామగ్రి ఇవ్వకపోవడం వల్ల కార్మికులు నిరసన తెలిపారు. ఆర్ ఎం టి యు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో తిరుపతి జిల్లా కన్వీనర్ దాసరి జయచంద్ర, పంచాయితీ నియోజవర్గ కన్వీనర్ ఎస్ చెన్నయ్య, ఆర్ పెంచలమ్మ, పెంచలయ్య, వి.పార్వతి, ఎస్ చెన్నమ్మ, టి. దేవమ్మ, డి. వెంకట శేషమ్మ, కె యాననమ్మ పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని, పిఎఫ్ జమ చేయాలని, పనిముట్లు , ఇతర సామగ్రి ఇవ్వాలని నిరసన తెలిపారు.

# నిత్య పూజకోనకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు స్పెషల్ బస్సులు ఏర్పాటు

## ఆర్టీసీ డిఎం కన్యాకుమారి

సిద్ధవటం మేజర్ న్యూస్ : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృశ్య భక్తులకు 40 స్పెషల్ బస్సులు ఏర్పాటు చేశామని కడప ఆర్టీసీ డిఎం కన్యాకుమారి తెలిపారు మండలంలోని వంతాటిపల్లి గ్రామ సమీపంలోని ఆశ్రమం వద్ద బుధవారం ఆమె మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిత్య పూజేశ్వర కోనకు 40 ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశామని శని ఆది సోమ 3 రోజులపాటు ఏర్పాటు చేశామని కడప ఆర్టీసీ బస్టాండ్ నుండి బయలుదేరి సిద్ధవటం గ్రామ శివారులోని షాది ఖానా వద్ద ఆర్టిసి కంట్రోల్ పాయింట్ వద్దకు చేరుకుంటాయని భక్తులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మహిళలకు శ్రీ శక్తి పథకం కింద ఉచిత ప్రయాణం వెసలపాటు ఏర్పాటు చేశామన్నారు ఈ కార్యక్రమంలో మంజుల, కంట్రోలర్ మల్లికార్జున, ఆర్టీసీ యూనియన్ ఎంప్లాయ్ బాల వెంకటేశు పాల్గొన్నారు.



# పాలఏకిరి కార్పొరేషన్ డైరెక్టర్లను త్వరగా నియమించాలి

## - ఇది స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమికి అదనపు బలం

## - టిడిపి సీనియర్ నాయకులు జి.వి.నాయుడు

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పాలఏకిరి కార్పొరేషన్ స్టేట్ ఛైర్మన్ ని నియమించి ఆరునెలలు కావస్తున్నా డైరెక్టర్లను నియమించలేదని,వెంటనే డైరెక్టర్లను నియమిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి, కూటమి విజయానికి దోహదపడుతుందని మదనపల్లి మండలం,పొన్నీటి పాళ్యం పంచాయతీ,పనసమాకులపల్లెకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు,పాలఏకిరి సాధికార సమితి సభ్యులు జి.వి.నాయుడు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలఏకిరి కార్పొరేషన్ నందు ఛైర్మన్ మరియు 15 మంది డైరెక్టర్లు ఉంటారని, అయితే ఇప్పటికే ఛైర్మన్ నియామకం పూర్తయిందని,రాష్ట్రవ్యాప్తంగా 15 మంది డైరెక్టర్లను నియమిస్తే పాలఏకిర్లను ఏకతాటిపైకి తీసుకొస్తామన్నారు.అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి అదనపు బలమన్నారు.కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలఏకిర్ల శ్రేయస్సు,అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తోందని ఇందులో ఎటువంటి సందేహం లేదన్నారు.ఎక్కువ శాతం పాల ఏకిర్లు టిడిపి పక్షాన ఉన్నారన్నారు.వెంటనే పాలఏకిర్ల కార్పొరేషన్ డైరెక్టర్లను నియమిస్తే కూటమి ప్రభుత్వానికి మరింత మేలు జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# జలజీవన్ పనులకు ఆర్అండ్ బి అధికారుల బ్రేక్...



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లెలో జరుగుతున్న జలజీవన్ పైపులైన్ ప్రధాన రహదారుల పనులు దాదాపు పూర్తికావొచ్చాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి ఇంటికి స్వచ్ఛ తాగునీరు అందించే లక్ష్యంతో 2370 కోట్లతో జలజీవన్ పథకాన్ని ప్రారంభించి శరవేగంగా పనులు జరుగుతున్నాయి.బుధవారం ఈ కోవలో జలజీవన్ పనులకు ఆర్ అండ్ బి శాఖ అధికారులు అడుగడుగున అడ్డుపడటంతో పనులు మందుకొడిగా సాగుతున్నాయి. ఆలస్యంగా మేల్కొన్న ఆర్ అండ్ బి అధికారులు జల జీవన్ పనులను అడ్డుకోవడం తో వివాదం చెలరేగింది. ఆర్ అండ్ బి శాఖకు చెందిన అధికారి జెసిబి యంత్రాలను అడ్డుకొని నానా హంగామా చేశారు.విధి లేని పరిస్థితుల్లో సదర్ కాంట్రాక్టర్ సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. విషయం తెలుసుకున్న ఆర్డబ్ల్యూఎస్ డీఆర్ఈఓ (డిస్ట్రిక్ట్ ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ ఆఫీసర్) సతీష్ కుమార్, డి ఈ చంద్రశేఖర్ రెడ్డి లు తమ సిబ్బంది డిపిఎం సంజయ్, ఏఈఈలు వినోద్ కుమార్, దినేష్, రియాజ్ లతో హుటాహుటిన తంబళ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడ జరుగుతున్న పైప్ లైన్ పనులను పరిశీలించి వివాదానికి గల కారణాలపై ఆరా తీశారు. సమస్య పరిష్కారానికి ఆర్ అండ్ బి అధికారుల కోసం వేచి చూసిన స్పందన రాకపోవడం విచారకరం. అనంతరం డిఆర్ఈఓ సతీష్ కుమార్ ఆర్ అండ్ బి ఉన్నతాధికారులతో తంబళ్లపల్లెలో జరుగుతున్న జల జీవన్ పైపులైన్ పనులు సజావుగా జరుగుతున్నాయని పనులకు అడ్డు తగలడం పై వివరణ ఇచ్చారు. ఆర్ అండ్ బి అధికారులు స్పందన అంతంత మాత్రమే. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలజీవన్ పైప్ లైన్ పనులను ఆర్ అండ్ బి అధికారులు అడుగడుగున అడ్డుకోవడంపై స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలు విమర్శిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు ఏదో ఒక సాకుతో జల జీవన్ పైప్ లైన్ పనులను అడుగడుగునా అడ్డుకుంటూ వస్తే ప్రతి ఇంటికి స్వచ్ఛతాగునీరు అందించాల్సిన ప్రభుత్వ లక్ష్యం అటకెక్కినట్లే. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఇరు శాఖల అధికారులను సమన్వయపరిచి జల జీవన్ మిషన్ పనులను మరింత వేగం పెంచి ప్రజలకు స్వచ్ఛ తాగునీటిని అందించేందుకు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..



## తెలుగు యువతలో చురుకైన నాయకుడు ప్రవీణ్ రాయల్

**- ఆర్టీసీ 1,2 డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్ వలి ప్రశంసలు**

**- కూటమి నాయకుల సమక్షంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు**

మదనపల్లె,మేజర్ న్యూస్ : నియోజకవర్గ తెలుగు యువత నాయకుడు ప్రవీణ్ రాయల్ పుట్టినరోజు వేడుకలు కూటమి నాయకుల సమక్షంలో ఘనంగా జరిగాయి.బుధవారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) ఆధ్వర్యంలో ఈ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.కూటమి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ప్రవీణ్ రాయల్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి,ఆశీస్సులు అందించారు.కూటమి నాయకులందరూ ఏకమై పాల్గొని తమ శుభాభినందనలు తెలియజేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ,తెలుగు యువత బలోపేతానికి ప్రవీణ్ రాయల్ నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు.అతి చిన్నవయసులోనే సమర్థవంతమైన యువ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకోవడం అభినందనీయమని కొనియాడారు. భగవంతుడి ఆశీస్సులతో ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,మదనపల్లె పట్టణ టిడిపి అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ (చింటు) మదనపల్లె నియోజకవర్గం అధ్యక్షులు ముద్దుకృష్ణమనాయుడు,పట్టణ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికారిక రాష్ట్ర నాయకులు మంగళ ప్రభాకర్,తెలుగు యువత నాయకులు,రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మార్పురి రమేష్ చౌదరి,కలిశం ప్రకాష్ నాయుడు,మిట్టపల్లి రాజు,రేపన బాబు,మైనార్టీ నాయకుడు తౌఫిక్ కూటమి నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 13న పుల్లయ్య స్వామి ఆరాధన ఉత్సవం

సిద్ధవటం మేజర్ న్యూస్ : కడప చెన్నై జాతీయ రహదారి బాకరాపేట శివారులో భాకరాపేట లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ భవానిశంకర స్వామి మరియు అవధూత పుల్లయ్య స్వామి ఆరాధన ఉత్సవం ఈనెల 13 (వెంకటరాజయ్య)ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం స్వామి వారిని పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించనున్నారు.ఉదయం 8 గంటల నుండి మేళ తాళాలతో స్వాములవారి ఊరేగింపు , తదుపరి 12గం!! నుండి అన్న ప్రసాద వితరణ కార్యక్రమము జరుపుటకు గ్రామస్తులు నిర్ణయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని జయప్రదం చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు తెలిపారు.



# భారతీయ సంస్కృతి విలువలు చాటిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ..

**- ఘనంగా నివాళులర్పించిన బిజెపి నేతలు**

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఏకాత్మ మానవతావాదం మరియు అంత్యోదయ సిద్ధాంత రూపకర్త,అహర్నిశలు భారతీయ సంస్కృతి విలువలను కాపాడుటకు కృషిచేసిన నిరాడంబర జీవితానికి నిదర్శనంగా నిలిచి, పెట్టుబడిదారీ వ్యవస్థకు సోషలిజానికి ప్రత్యామ్నాయం ఏకాత్మ మానవతావాదమేనని నిరూపించిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ బలి దివస్ సందర్భంగా అన్నమయ్య జిల్లా కేంద్రం,మదనపల్లె పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జరిగిన సమర్పన్ దివస్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీ మార్కెట్ డైరెక్టర్ మరియు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి శశిభూషణ్ వంగల మార్గదర్శనం చేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నేత చల్లపల్లి నరసింహారెడ్డి మాట్లాడుతూ అంత్యోదయ సిద్ధాంతం కోసం తన జీవితమంతా తన జ్ఞానాన్ని అంతా పార్టీ కోసం అంకితం చేసి సాధారణ జీవితాన్ని గడిపి అసాధారణమైనటువంటి నిర్ణయాలని ప్రభావితం చేసి కుల,మత,వర్గ విచక్షణ లేకుండా అత్యంత పేదవాడు చిట్టచివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ ఫలాలు చేరాలని అప్పుడే సమసమాజం ఏర్పడుతుందని నమ్మిన సిద్ధాంతాన్ని ఆచరణాత్మకంగా చూపించిన వ్యక్తి దీన్ దయాల్ ఉపాధ్యాయ అని వారికి నివాళు లర్పించడమంటే వారు చూపిన,వారి ఆచరించిన బాటలో నేటితరం



పయనించాలని కోరారు.భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమర్పణ దివస్ జిల్లా కన్వీనర్ పులిరెడ్డి నరేంద్ర కుమార్ రెడ్డి,కో-కన్వీనర్ శీలంవారి పల్లి రామ్మోహన్,విజయభారతి విద్యాసంస్థ చైర్మన్ నల్లు స్వామి సేతు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్,ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి ఆనంద్,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓసూరి కిరణ్ కుమార్,రామదాసు,మఠం కిరణ్,బర్నేపల్లి రవికుమార్,రామస్వామి రెడ్డి,భగవాన్,పీట్ల అంజలి,పూల నాగరాజు,తరిగొండ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌యుబిలో రాకపోకలు ప్రారంభం

**లోటు పాట్లు తెలపాలని ప్రజలను కోరిన రైల్వే అధికారులు**

నందలూరు మేజర్ న్యూస్:నందలూరు మండలం లోని అరవపల్లి నాగిరెడ్డి పల్లి గ్రామాలను అనుసందానం చేస్తూ రైల్వే అధికారులు నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి( ఆర్ యు బి ) ను బుధవారం ప్రజల సౌకర్యార్థం ఒక వారం రోజుల పాటు ట్రైల్ రన్ ఏర్పాటు చేయడం జరిగిందని రైల్వే అధికారులు తెలిపారు. రైలు రాక పోకల వల్ల నిత్యం గేట్ వేయడం దాని వల్ల ప్రజలకు కలుగు ఆసౌకర్యాలు ను అదికమించే విధంగా ఈ రైల్వే అండర్ బ్రిడ్జి( ఆర్ యు బి ) ను భారీగా నిధులు వెచ్చించి నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు.

**ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిశీలన కోసం.**

మండలం లోని ప్రజలు ఈ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణంలో ఏటువంటి ఫిర్యాదులు వచ్చిన వాటిని మా పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకుని పోవడం జరుగుతుందని అన్నారు. అలాగే వాటి పరిష్కారానికి చొరవ తీసుకునే లా చూస్తామని అన్నారు. వారం రోజుల పాట్లు రాకపోకలు కల్పించామని తెలిపారు. ప్రస్తుతం నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి నందు వారం రోజుల పాటు ప్రజలు కు రాక పోకలు కల్పించామని ఇందులో ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని రైల్వే అధికారులకు తెలపాలని కోరారు.సర్దుబాట్లు ఉంటే మార్పులు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల నుండి వచ్చిన పిర్యాదులు మా పై స్థాయి అధికారులకు తెపిలి దానికి సంబందించిన అధికారుల ద్వారా సర్దుబాటు చర్యలు జరిగేలా చూడడం జరుగుతుంది అని అన్నారు.



## మిట్స్‌లో యూనియన్ బడ్జెట్ - 2026పై సింపోజియం సెమినార్



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో భారతదేశ యూనియన్ బడ్జెట్ – 2026 కర్తవ్య రోడ్ మ్యాప్ అనే ప్రతిష్ఠాత్మక అకాడమిక్ సింపోజియం సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిట్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ పాల్గొని యూనియన్ బడ్జెట్ ప్రాముఖ్యతను వివరిస్తూ ఎం.బి.ఏ విద్యార్థులకు భారతదేశ మారుతున్న ఆర్థిక విధానాలు,యూనియన్ బడ్జెట్లోని వ్యూహాత్మక దిశను వృత్తిపరంగా అర్థం చేసుకునేలా రూపొందించబడిందన్నారు.ఎం.బి.ఏ విద్యార్థులు రూపొందించిన విశ్లేషణాత్మక ప్రెజెంటేషన్ల ద్వారా ఆర్థికలోటు లక్ష్యం,మూలధన వ్యయం,పన్నువిధానాల్లో మార్పులు,టెక్నాలజీ మరియు తయారీ రంగాల్లో ప్రభుత్వ కార్యక్రమాలు,వ్యవసాయ రంగ అభివృద్ధి చర్యలు,మౌలిక వసతుల విస్తరణ,గ్రీన్ టెక్నాలజీలు,సామాజిక మరియు సేవా రంగాల్లో ఉన్న అవకాశాలపై వివరణ ఇచ్చారు.అనంతరం విభాగాధిపతి డాక్టర్ భాను శ్రీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆర్థిక విశ్లేషణ,పాలసీ అవగాహన,వ్యూహాత్మక ఆలోచనా సామర్థ్యం పెరిగి,భవిష్యత్తులో మేనేజ్‌మెంట్ రంగంలో బాధ్యతాయుత నిర్ణయాలు తీసుకునే నిపుణులుగా తయారవడానికి దోహదపడుతుందన్నారు.కార్యక్రమంలో బి.శ్రీకాంత్,డాక్టర్ ప్రగీత,డాక్టర్ ఎన్.వెంకటరమణ జడ్జీలుగా వ్యవహరించి బడ్జెట్ విశ్లేషణ పోటీ కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డీన్ – స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డాక్టర్ భాను శ్రీ రెడ్డి,కోఆర్డినేటర్ డాక్టర్ జి.తౌసీఫ్ అహ్మద్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దైనందిన జీవితంలో ఆటవిడుపు "ఇగ్నైయిట్ 3X" విజయవంతం



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్.రోజువారి చదువులతో బిజీగా ఉండే కేఎల్ఎం కళాశాల విద్యార్థినులకు గత మూడు రోజులుగా ఆటవిడుపు , అవగాహన కలిగించే కార్యక్రమాల సమ్మేళనం లభించింది. కళాశాలలో నిర్వహించిన "ఇగ్నైయిట్ 3x" కార్యక్రమం విద్యార్థినుల కు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడింది. ఈ మూడు రోజుల కార్యక్రమాల్లో విహారయాత్ర, సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన సదస్సులు, కృత్రిమ మేధ ఉపయోగాలపై వివరాలు, ఇండస్ట్రీ సందర్శన వంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు విద్యార్థినుల మనసులను దోచుకుని, వారికి కొత్త అనుభవాలను అందించాయి.బుధవారం నిర్వహించిన మహిళా సాధికారత సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న "సఖి" వన్ స్టాప్ సెంటర్ ప్రతినిధి సునీత మహిళలపై జరుగుతున్న హింసపై ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ మధ్య తేడాను స్పష్టంగా గుర్తించగలగాలని సూచించారు.మరో అతిథిగా విచ్చేసిన అశ్విని మహిళలు సమాజంలో మరింత జాగ్రత్తగా మసలుకోవాలని, ప్రేమ వివాహాల విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బాహ్య సౌందర్యం కన్నా అంతర్గత సౌందర్యమే ముఖ్యమని ఆమె వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. రత్నమ్మ మాట్లాడుతూ మహిళలు విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.ఇలాంటి అవగాహనా సదస్సులు విద్యార్థినుల్లో ఉన్న భయాలను తొలగించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కళాశాల కరెస్పాండెంట్ రాజేశ్వరి తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే. చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఈ మూడు రోజుల కార్యక్రమాల వల్ల విద్యార్థినులు ఎంతో లబ్ధి పొందారని పేర్కొన్నారు.మూడు రోజులపాటు నిర్వహించిన "ఇగ్నైయిట్ 3X" కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

### – డి.ఎమ్ అండ్ హెచ్.ఓ డాక్టర్ లక్ష్మీనరసయ్య

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అన్నమయ్య జిల్లా వైద్యఆరోగ్య శాఖధికారి డాక్టర్ లక్ష్మీ నరసయ్య పిలుపునిచ్చారు.బుధవారం డి.ఎమ్ అండ్ హెచ్.ఓ వారి కార్యాలయంలో ఈనెల 17వ తేదీన నిర్వహించబోవు జాతీయ నులి పురుగుల నిర్ములన కార్యక్రమాన్ని అమలుపై మాట్లాడుతూ జిల్లాలో సంవత్సరం నుండి 19 సంవత్సరం వయస్సు లోపల గల లక్ష్యం పిల్లలు 396796 మంది ఉన్నారన్నారు. మొత్తం స్కూల్స్,కళాశాలలు,వసతి గృహాలు కలిపి 5036 ఉన్నాయి.వీరందరికీ ఈ నెల 17వ తేదీన అల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలు మింగించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఢీ వార్మింగ్ డేను ఈ నెల 17వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలలు, డిగ్రీ,పాలిటెక్నిక్,నర్సింగ్ జూనియర్ కళాశాలలో ఉన్న 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు అల్బెండజోల్ 400



మిల్లిగ్రాముల మాత్రలు మధ్యాహ్నం భోజనం అనంతరం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.17వ తేదీన మాత్రలు తీసుకోని వారి కొరకు ప్రత్యేకంగా ఈ నెల 24వ తేదీన మాప్ అప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం అమలు విజయవంతం కొరకు వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ,గిరిజన సంక్షేమ,పురపాలక సంక్షేమ,పంచాయతీ రాజ్,స్వచ్ఛంద సేవా సంస్థలు,జువైనల్ శాఖలు కలసి పనిచేయడం జరుగుతుందన్నారు.ఇప్పటికే మాత్రలు అన్నీ పాఠశాలలకు, కళాశాలలకు ఇవ్వడం జరిగిందనీ, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కొరకు,నులిపురుగులు లేని సమాజ స్థాపనకు ప్రతీ సంవత్సరంలో రెండు దఫాలు డీ వార్మింగ్ డే కార్యక్రమంలో భాగంగా అల్బెండజోల్ 400 మిల్లిగ్రాములు మాత్రలు రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా పిల్లలు అందరికీ ఉచితంగానే అన్ని ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలలు,జూనియర్ కళాశాలలో,అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.విద్యార్థులలో నులిపురుగులు నిర్మూలించి రక్తహీనత నివారణ చేయడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరగడంతో పాటు,మానసిక,శారీరక పెరుగ ుదల ఉంటుందన్నారు.ముఖ్యంగా కిశోర బాలికలకు ఐరెన్ అత్యంత అవసరమని అందుకే నులిపురుగులు లేని సమాజ స్థాపనకు అందరం కలిసి పనిచేద్దామని అన్నమయ్య జిల్లా డి.ఎమ్ అండ్ హెచ్.ఓ కోరారు.

## ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో చేపల నిల్వాలు తగ్గుతున్నాయి :ఎంపి

నందలూరు మేజర్ న్యూస్:బుధవారం రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం (కాకినాడ/ఉప్పాడ ప్రాంతాలు)లో చేపల నిల్వాలు తగ్గడం మరియు పరిశ్రమల కాలుష్యం కారణంగా మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఎంపీ మేడా రఘునాథ్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చిన సందర్భంగా కేంద్ర మత్స్యశాఖ మంత్రి లి రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్)లి తెలిపారు, పరిశ్రమల కాలుష్య అంశాలు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ పరిధిలోకి వస్తాయని, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (బ్రూజదీ) మరియు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లు చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు.



ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ూ్రూజదీ) ఉప్పాడ సమీపంలో సముద్రంలో విడుదల అవుతున్న పరిశ్రమల వ్యర్థాలపై పరిశీలన ప్రారంభించిందని, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ (చీ×ూ), చీజుజు=× మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయ నిపుణులతో మూడు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసి వేగవంతమైన పర్యావరణ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ సముద్ర చేపల ఉత్పత్తి 2019–20లో 5.64 లక్షల టన్నుల నుంచి 2024–25లో 6.51 లక్షల టన్నులకు పెరిగిందని, సముద్ర చేపల నిల్వల్లో పెద్దగా తగ్గుదల కనిపించలేదని తెలిపారు.

మత్స్య సంపద పరిరక్షణ కోసం కృత్రిమ రీఫ్‌లు ఏర్పాటు, సముద్ర రాంచింగ్, 61 రోజుల చేపల వేట నిషేధం, చిన్న చేపల వేట నియంత్రణ, టర్టిల్ ఎక్స్‌క్లూడర్ పరికరాల వినియోగం వంటి చర్యలు అమలు చేస్తున్నట్లు వివరించారు.అదనంగా, ప్రధాన్ మంత్రి మత్స్య సంపద యోజన (్రావీమీ) కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ?2416.92 కోట్ల ప్రాజెక్టులకు ఆమోదం ఇచ్చి, అందులో ?569.86 కోట్లు కేంద్ర వాటాగా మంజూరు చేసినట్లు తెలిపారు. పడవలు, వలలు, ఫిషింగ్ హార్బర్లు, ఐస్ ప్లాంట్లు, కోల్డ్ స్టోరేజీలు వంటి మౌలిక వసతులకు నిధులుకేటాయించబడుతున్నాయి.చేపల వేట నిషేధ కాలంలో సామాజిక–ఆర్థికంగా వెనుకబడిన సంప్రదాయ మత్స్యకార కుటుంబాలకు సంవత్సరానికి ?3,000 ప్రభుత్వ సహాయం మరియు ?1,500 లబ్ధిదారుల వాటాతో మొత్తం ?4,500 ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వెల్లడించారు.మత్స్యకారుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, అవసరమైన చర్యలు తీసుకుంటుందని కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్)లి లికిత పూర్వకంగా వివరణ ఇవ్వడం జరిగింది.

## మహిళలకు, బాలికలకు రక్షణ కవచం – 'శక్తి' యాప్‌పై అవగాహన

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్.మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగం 'శక్తి' యాప్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు పాఠశాలలు, కళాశాలలు, వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లు మరియు మహిళలు పనిచేస్తున్న కంపెనీల్లో భద్రతపై చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నారు.

ఈ క్రమంలో కొప్పర్తి పారిశ్రామిక వాడ సమీపంలోని పావని వర్కింగ్ విమెన్స్ హాస్టల్‌లో బుధవారం సాయంత్రం చింతకొమ్మదిన్నె సి.ఐ బాలమద్దిలేటి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సి.ఐ బాలమద్దిలేటి



మాట్లాడుతూ, అపాయం లేదా అనుకోని ఘటనలో చిక్కుకున్నప్పుడు 'శక్తి' యాప్‌లోని ఎస్.ఓ.ఎస్ బటన్‌ను నొక్కడం ద్వారా లేదా డయల్ 100/112కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం పొందవచ్చన్నారు. సమాచారం అందిన 10 నిమిషాల్లో పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపడతారని తెలిపారు.అదేవిధంగా మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలు, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తు చేశారు: ప్రతి మహిళ తన భద్రత కోసం ప్రభుత్వం కల్పించిన చట్టాలు, సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలని, ఆపద సమయాల్లో భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ నిర్వాహకులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.